నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
1
మెదక్
ఆదివారం | 17 మార్చి 2024 | www.navatelangana.com

గీతంలో విజయవంతంగా ముగిసిన క్రీడా పోటీలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో 'గస్టో - 2024' పేరిట నిర్వహిస్తున్న మూడ్రోజుల అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిసినట్టు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. విజేతలకు ప్రొఫెసర్ సి.త్రినాథరావు, ప్రొఫెసర్ ఎం. అక్కలక్ష్మి, డాక్టర్ ఫణికుమారి, డాక్టర్ ఉమా సుస్మిత పెరెసా, డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి తదితరులు బంగారు పతకాలు, ట్రోఫీలను ఇచ్చి సత్కరించారు. వివిధ క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని వారు ఉద్ఘాటించారు. ముఖ్యమైన జీవిత పాఠమైన గెలుపు-ఓటమి.. రెండింటినీ సునాయాసంగా అంగీకరించడం నేర్చుకుంటారని వారు అభిప్రాయపడ్డారు.

సీసీరోడ్లు ప్రారంభం



నవతెలంగాణ - నారాయణఖేడ్ రూరల్

నాగల్‌గిద్ద మండలంలోని నాగల్‌గిద్ద వల్లూరు, ఖూర్, గొందేగావ్ గ్రామాల్లో ప్రతీ గ్రామంలో ఎస్‌డీఎఫ్ జీఎస్ కింద మంజూరైన నిధులతో రూ.5 లక్షల నుంచి 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్లను ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గుండెరావు పాటిల్, సంజీవ్ పాటిల్, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్, నారాయణ్ జాదవ్, బస్వరాజ్, ప్రదీప్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, రమేష్ చౌహాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కన్న తండ్రిని చంపిన కసాయి కొడుకు



నవతెలంగాణ-పాపన్నపేట

నిత్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులతో తరచు గొడవ పడుతున్నాడని విసుగు చెందిన కొడుకు కన్న తండ్రినే కడతేర్చిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామానికి చెందిన సంగం ప్రేమానందం(37)కు భార్య సుగుణమ్మ, ఇద్దరు కుమారులు సందీప్, చింటూ ఒక కూతురు సంపూర్ణ ఉన్నారు. కొన్ని రోజులుగా ప్రేమానందం తరచూ కుటుంబీకులతో గొడవ పడుతున్నాడు. గ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయతీలు జరిగినా గొడవలు సద్దుమనగలేదు. దీంతో సుగుణమ్మ తన పిల్లలతో కలిసి తన పుట్టినిల్లు రెడ్డిపల్లిలో ఉంటూ జీవనం సాగిస్తుంది. గత మూడు రోజుల క్రితం ఇంట్లో మళ్లీ గొడవ చోటుచేసుకుంది. దీంతో సుగుణమ్మ మరలా తన పుట్టింటికి వెళ్లిపోయింది. ప్రేమానందం మాత్రమే ఇంటి వద్ద ఉంటున్నాడు. దీంతో విసుగు చెందిన పెద్ద కుమారుడు సందీప్ తన తండ్రిని ఎలాగైనా హత్య చేయాలని భావించాడు. శనివారం గ్రామానికి వచ్చి ఇంట్లో ఉన్న తాత ప్రసాద్‌ను ఇంటి బయటకు వెళ్లగొట్టి తలుపులు మూసివేసి ప్రేమానందంను వాటర్ హీటర్‌తో కొట్టాడు. అనంతరం చున్నీతో మెడకు ఉరివేసి చంపాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, క్లూస్ టీం బృందం ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

మైనర్‌ల జోలికెళ్తే జైలుకే..



నవతెలంగాణ-రాయికోడ్

మైనర్ అమ్మాయిల జోలికి వెళ్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుని జైలుకు పంపిస్తామని ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని పోలీస్ స్టేషన్లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఈ మధ్య యువత, పెద్దవారు అనే తేడా లేకుండా మైనర్ అమ్మాయిలకు మాయ మాటలు చెప్పి, వెంటపడుతున్నారన్నారు. అలాంటి వారిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేస్తే.. జీవితాంతం జైల్లో ఉండాల్సి వస్తుందన్నారు. వారికి సహకరించిన వారిపై కూడా కేసు నమోదు అవుతుందన్నారు. కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు.

వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్‌గా ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

జిల్లాలో ఎంతో ప్రసిద్ధిగాంచిన గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరన్న గూడెం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది ప్రతాపరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగారావు ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలోనే ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుందని.. ఆ కార్యక్రమానికి మంత్రి దామోదర రాజనర్సింహ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, జిన్నారం ఎంపీపీ డి.రవీందర్ గౌడ్‌తో పాటు మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరవుతారన్నారు. కాబట్టి కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-కల్హేర్

జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మాజీ జహీరాబాద్ ఎంపీ, ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నిజాంపేట మండల సీనియర్ నాయకులు సాయిబాబా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. గత పదేండ్లుగా జహీరాబాద్ ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ జహీరాబాద్ పార్లమెంటును.. అందులో ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధి అభివృద్ధి జరగాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ కుమార్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.



నిరుపేద వధువుకు పుస్తె మెట్టెల బహూకరణ

నవతెలంగాణ - నంగునూరు

నంగునూరు మండల కేంద్రం బీసీ కాలనీలోని నిరుపేద కుటుంబానికి చెందిన భువనాద్రి లక్ష్మి -నరసింహులు కూతురు కవిత వివాహానికి నంగునూరు గ్రామ మాజీ సర్పంచ్ చౌదవెళ్ల మమత జయపాల్ రెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు గ్రామ బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ కనకయ్య, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సనాదుల బాల పోచయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి కందుల అనంతం, బీఆర్ఎస్ నంగునూరు గ్రామ యూత్ అధ్యక్షుడు గొరిటోయిన స్వామి, సిద్దిపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి, దేవులపల్లి కృష్ణ, ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ దేవులపల్లి రాజేందర్, వధువు కుటుంబ సభ్యులు, ఏకలవ్య కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి లో ఎస్‌బీఐ బ్యాంక్ ఏర్పాటు



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మండల కేంద్రంలో త్వరలో ఎస్‌బీఐ బ్యాంకు ను ఏర్పాటు చేయనున్నట్లు ఎస్‌బీఐ ఏజీఎం అరుణ జ్యోతి తెలిపారు. శనివారం కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న ఆమెకు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడారు కొమురవెల్లి దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకు తో పాటు ఏటీఎం ను ఏర్పాటు చేస్తామన్నారు. మే మొదటి వారం వరకు బ్యాంకు సేవలు అందుబాటులోకి వస్తాయని, అందుకు తగిన బిల్డింగును రీజనల్ మేనేజర్ సంతోష్ యాదవ్ తో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పునరుద్ధరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, బాలాజీ దేవాలయ అర్చకులు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మోగిన సార్వత్రిక నగారా



- ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- 26న నామినేషన్ల పరిశీలన, 29 ఉపసంహరణ గడువు
- మే 13న పోలింగ్.. జూన్ 4న ఓట్ల లెక్కింపు
- మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో కోడ్ అమలు
- పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధం
- ఏర్పాట్లలో మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, కామారెడ్డి జిల్లా కలెక్టర్లు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. కేంద్ర ఎన్నికల కమిషన్ శనివారం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఏడు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. తెలంగాణలో నాల్గో దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఉమ్మడి మెదక్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల పరిధిలో ఉన్న మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. నాలుగు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ అమలు చేయడంతో పాటు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు కూడా మొదలయ్యాయి. ఇప్పటికే ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, అధికారులు, కోడ్ అమలు కోసం ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు వంటి ప్రక్రియలన్ని చకచకా జరిపోయాయి. కోడ్ అమల్లోకి రావడంతో కొత్త పథకాల ప్రకటన, అమలు ఆగిపోయింది. ఇదివరకు ప్రకటించిన ఇంటి రుణమాఫీ పథకం అమలుల్లోనూ ముందడుగు ఉండకపోవచ్చు.

ఎన్నికల షెడ్యూల్ ఇలా...

కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ఇలా ఉంది. ఏప్రిల్ 18 సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. ఆ రోజు నుంచే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించే ప్రక్రియ ప్రారంభం కానుంది. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణకు చివరి గడువు కలదు. వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి వచ్చిన నామినేషన్లను 26న పరిశీలిస్తారు. ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కావడంతో పోటీ నుంచి తప్పుకోవాలనుకున్న అభ్యర్థులు ఆ రోజున తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు అవకాశముంది. ఉపసంహరణ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల అభ్యర్థుల గుర్తులను కేటాయించి ఆయా నియోజకవర్గాలలో పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తారు. నామినేషన్ల పర్వం ముగిశాక ఎన్నికల ప్రచారానికి సుదీర్ఘ కాలం గడువు ఉంది. మే 13న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. దేశ వ్యాప్తంగా ఏడు దశల పోలింగ్ ప్రక్రియ ముగిశాక జూన్ 4వ తేదీన ఓట్లను లెక్కిస్తారు.

అమల్లోకి వచ్చిన కోడ్..

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అదివారం నుంచే మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కోడ్‌ను అమలు చేయనున్నారు. ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై తీసుకోవాల్సిన చర్యలపై ఏఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్‌లతో నాలుగు జిల్లాల కలెక్టర్లు శనివారం సమీక్షించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 28 ప్రకారం ఎన్నికల కమిషన్ పరిధిలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలు, నగదు, మద్యం పంపిణీని గుర్తించనున్నారు. ఆధారాలు సేకరించి రికార్డు చేయనున్నారు. సి-విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నారు. ఎన్నికల విధుల్లో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ బందాలు నగదు, ఇతర అభరణాలు సీజ్ చేయనున్నారు. వీటిని వీడియో ఫుటేజ్ తీస్తారు. వీడియో సర్వేలెన్స్ బందా లు, వీడియో వ్యూయింగ్ బందాలు, అకౌంటింగ్ బృందాలు ఎన్నికల రాజకీయ సభలు, ర్యాలీలను ప్రత్యక్షంగా పరిశీలించి వినియోగించిన వాహనాలు, కుర్చీలు, స్టేజి, సౌండ్ ఏర్పాట్లు, భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేస్తారు.

నాలుగు జిల్లాల కలెక్టర్ల సమన్వయం

మెదక్, జహీరాబాద్ రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు నాలుగు జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్నాయి. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. సంగారెడ్డి, పటాన్‌చెరు, మెదక్, నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాలున్నాయి. దీంతో మూడు జిల్లాల కలెక్టర్లు, ఆర్డీలు ఎన్నికల నిర్వహణ, కోడ్ అమలు గురించి నిత్యం సమన్వయం చేసుకోనున్నారు. ఆదివారం మూడు జిల్లాల కలెక్టర్లు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు సంగారెడ్డి, కామారెడ్డి జిల్లా పరిధిలో ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాలుండగా కామారెడ్డి జిల్లాలో జుక్కల్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇక్కడ కూడా అధికారులు ఎన్నికల నిర్వహణలో నిమగ్నమయ్యారు.

లోక్ అదాలత్ ద్వారా 51078 కేసులు పరిష్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.ప్రభాకర్‌రావు అధ్యక్షతన శనివారం సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో పది బెంచులు ఏర్పాటు చేసి మిగతా మండలాల్లో బెంచీలను జహీరాబాద్, నారాయణఖేడ్, జోగిపేట్ కోర్టుల్లో ఏర్పాటు చేసి సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. తెలంగాణ హైకోర్టు జడ్జ్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పి. శ్యామ్ కోషి, తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ సంయుక్త కార్యదర్శి జి.గోవర్ధన్‌రెడ్డి సంగారెడ్డి కోర్టులో శనివారం జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్ బెంచీలను వర్చువల్‌గా వీక్షించారు. జిల్లా జడ్జి మాట్లాడారు.. రాజీమార్గాన కేసులను పరిష్కరించడం వల్ల సమయం ఆదా అవుతుందని.. సత్వర న్యాయం పొందుతారన్నారు. కక్షిదారులకు పరిహారం కూడా అనుకున్న సమయంలో అందుతుందని.. దానికి న్యాయవాదులు, అధికారులు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేశారన్నారు. ఈ లోక్ అదాలత్‌లో భూసేకరణ పరిహారానికి సంబంధించి భూసేకరణ నష్టపరిహారాన్ని కూడా అందించామన్నారు. ఈ లోకదాలత్ నందు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా తొమ్మిది బెంచీలు ఏర్పాటు చేసి.. క్రిమినల్ కాంపౌండ్ కేసులు 16206, మోటార్ వాహన ప్రమాద నష్ట పరిహార కేసులు 29, సివిల్ తగాదాలు 20, బ్యాంకు రికవరీ కేసులు 85, ప్రీ లిటిగేషన్ కేసులు 34002, విద్యుత్ చౌర్య కేసులు, ప్రీ లిటిగేషన్ ఏపీ టీఎస్ కేసులో 723, భూ సేకరణ కేసులు వంద మొత్తం 51078 కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. ఈ లోకాదాలత్‌లో జిల్లా మొదటి అదనపు జడ్జ్ జె. సుదర్శన్, రెండో అదనపు జిల్లా జడ్జి డాక్టర్ పి కృష్ణమూర్తి, మూడో అదనపు జిల్లా జడ్జి సునీతా కుంచాల, నాల్గో అదనపు జిల్లా జడ్జి ఎం.లావణ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె.హనుమంతరావు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మణ్ చారి, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ తేజ, బార్ ప్రెసిడెంట్ ఎ. విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, ఎస్పీ రూపేష్, డీఆర్ఓ, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత గద్య కరదీపిక పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల భారతీయ విద్యా భవన్స్ పాఠశాలలో 'అపరిచిత గద్య కరదీపిక' పుస్తకాన్ని ప్రిన్సిపల్ ఉమాశాస్త్రి శనివారం ఆవిష్కరించారు. భవన్స్ పాఠశాలలో తెలుగు విభాగాధిపతి సముద్రాల వేణువర్ధన్ ఈ పుస్తకాన్ని రచించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. సీబీఎస్‌ఈ స్టేట్ తెలుగు సిలబస్‌లు బోధించే ఉపాధ్యాయులకు ఈ పుస్తకం ఎంతో ప్రయోజనం ఇస్తుందని ఉమా శాస్త్రి తెలిపారు. హైదరాబాద్‌లోని అనేకమంది తెలుగు ఉపాధ్యాయులు కోరిక మేరకు వేణువర్ధన్ ఈ పుస్తకాన్ని రచించారని, అందులో ఎన్నో అద్భుతమైన నైతిక, విజ్ఞాన అంశాలతో పాటు ఎందరో మహనీయుల జీవిత విశేషాలు ఉన్నాయని ప్రిన్సిపల్ సంతోషం వ్యక్తం చేశారు. ఎనిమిది తరగతి నుంచి పోటీ పరీక్షల వరకు ప్రశ్నపత్రాల్లో ఇవ్వదగిన అపరిచిత గద్యాలు ఇందులో ఉన్నాయని, ఇది నిజంగా ఉపాధ్యాయులకు కరదీపిక అని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రచయిత సముద్రాల వేణువర్ధన్‌ను ఘనంగా సన్మానించారు. రచయిత వేణువర్ధన్ మాట్లాడారు.. ఒక్క తెలుగు ఉపాధ్యాయులకే కాక ఈ పుస్తకం ఇతర సబ్జెక్టుల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుందని, ఇది చదివితే అనేక కొత్త విషయాలు తెలుసుకున్నామనే తృప్తిని పొందుతారని చెప్పారు. తొలిముద్రణలో 200 పుస్తకాలు అనేక మందికీసున్నారని, పుస్తకం మలి ముద్రణకు సిద్ధమవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. పుస్తక రచనలో తోడ్పాటును సంపూర్ణంగా అందించిన ప్రిన్సిపల్ ఉమా శాస్త్రికి ధన్యవాదాలు తెలిపారు. ప్రోత్సహించిన వైస్ ప్రిన్సిపల్ శ్రీవాణికి, తోటి తెలుగు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగపడే మరిన్ని పుస్తకాలను ఆయన వెలువరించనున్నట్టు వేణువర్ధన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోఅవగాహన సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

మార్చి 23న భగత్‌సింగ్ వర్థంతి నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎల్లంకి డిగ్రీ కళాశాలలో శనివారం డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్త మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్యం హాజరై మాట్లాడారు.. యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలై పెడదోవన పడుతున్నారన్నారు. దాంతో చదువుకు దూరమవుతూ కుటుంబాన్ని, తమ జీవితాన్ని కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు. డ్రగ్స్ మాఫియా విపరీతంగా పెరిగిపోవడానికి కారణం పాలకులే అని అన్నారు. యూనివర్సిటీ విద్యార్థులపై ప్రాంగణంలో కూడా గంజాయి డ్రగ్స్ దొరకడం వల్ల 15 నుండి 30ఏండ్ల పైబడిన విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు డబ్బులు లేని సమయంలో దొంగతనాలకు, హత్యలకు పాల్పడుతున్నారని.. చివరకు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారన్నారు. అలాగే చిన్నపిల్లల కిడ్నాపర్లుగా మారుతున్న పరిస్థితి ఉందన్నారు. డ్రగ్స్ మాఫియాపై పోలీసులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం అనుకుంటే డ్రగ్స్ తయారు చేసే కంపెనీ సీజ్ చేయొచ్చు కదా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. దేశ భవిష్యత్ యువత మీద ఆధారపడి ఉందని చాలామంది చెప్తుంటారు.. అది నిజమే యువత చెడు మార్గంలో కాకుండా మంచి మార్గంలో వెళ్లే విధంగా ప్రభుత్వం గాని, అధికారులు కాని కృషి చేయాలన్నారు. అందుకు సంబంధించి అవగాహనా సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, రవికిరణ్ గౌడ్, వాణి, కార్తీక్ విద్యార్థులు పాల్గొన్నారు.

అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- చుక్క నర్సయ్య స్మారకార్థం స్కాలర్‌షిప్ అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

అమర వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చుక్క నర్సయ్య 10వ వర్ధంతి సభను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చుక్క రాములు హాజరై.. చుక్క నర్సయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ పుర్యాకలం కార్యకర్తల ఇద్దరి పిల్లలకు చుక్క నర్సయ్య మెమోరియల్ స్కాలర్‌షిప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల త్యాగం మరువలేనిదన్నారు. ఆనాడు ఆయన చూపిన ఆదర్శాలు, పోరాట తెగువను అందుకొని తనతోపాటు అనేకమంది యువకులను ఉద్యమంలో నిలిపారన్నారు. అమరుల ఆశయ సాధన కోసం బలమైన ప్రజా పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కే.రాజయ్య, ఏ.మాణిక్ నాయకులు నరసింహులు, అశోక్, బాగా రెడ్డి, రమేష్‌గౌడ్, నర్సింహారెడ్డి, రాజయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ పోరాట స్ఫూర్తికి చుక్క నర్సయ్య ఆకర్షితులై ప్రజల కోసం అనేక పోరాటాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణ 2 ,31 వ వార్డులలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదేశాల మేరకు ఉచితంగా కుట్టు శిక్షణ పొందిన 100మంది మహిళకు మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలి అన్న ఉద్దేశంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి వారందరికీ ఉచితంగా కుట్టు మిషన్ లను అందించడం జరుగుతుందని అన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ద్వారా సిద్దిపేట నియోజకవర్గం లో 2300 మంది మహిళలు లబ్ధి పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయిని చంద్రం, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, పలువురు పట్టణ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు సాయి కృష్ణ, రమ్య జ్యోతి, పలు వార్డుల ఆర్పీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి హుండీ లెక్కింపు

- 68 రోజులకు రూ.15,41,514 హుండీ ఆదాయం
- అన్నదానం హుండీ ఆదాయం రూ.80,814



నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని గణేష్ గడ్డ వద్ద స్వయంభూగా వెలిసిన శ్రీ సిద్ధి గణపతి ఆలయంలో శనివారం అసిస్టెంట్ కమీషనర్ వి.శివరాజ్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపును నిర్వహించారు. దేవాదాయ శాఖ శ్రీసిద్ధి గణపతి ఆలయానికి సంబంధించిన 68 రోజుల హుండీ ఆదాయం రూ.15,41,514 (పదిహేను లక్షల నలభై ఒక్క వెయ్యి ఐదు వందల పద్నాలుగు రూపాయలు), అలాగే అన్నదానం హుండీ ఆదాయం రూ.80,814 (ఎనభై వేల ఎనిమిది వందల పద్నాలుగు రూపాయలు) వచ్చిందని ఆలయ ఈఓ పి.మోహన్ రెడ్డి తెలిపారు. భక్తులు కానుకల రూపంలో సమర్పించిన వచ్చిన ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మల్లికార్జున్ రెడ్డి, ఈశ్వర్, నాయకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ అజయ్ శర్మ, జగదీశ్ స్వామి,భక్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నీల స్వామి



నవతెలంగాణ-రాయపోల్

బీజేపీ పార్టీ నూతన మండల ప్రధాన కార్యదర్శిగా అనాజీపూర్ గ్రామానికి చెందిన నీల స్వామిని నియమిస్తున్నట్టు దుబ్బాక మాజీ ఎమ్మెల్యే, మెదక్ పార్లమెంటు అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. శనివారం నీల స్వామికి నియామక పత్రం అందజేశారు. బీజేపీ పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, ప్రతి కార్యకర్త నిస్వార్థంగా పనిచేయాలని అన్నారు. నీల స్వామి మాట్లాడుతూ రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావుకి, బీజేపీ మండల అధ్యక్షులు రాజా గౌడ్, ఎన్నికకు సహకరించిన ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు రాజా గౌడ్, మండల మాజీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు మంకిడి స్వామి, సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్, కృష్ణ గౌడ్,నరేష్ గౌడ్, స్వామి, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని తునికి ఖల్సా ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. దీక్షిత, నిఖిత, ప్రధానోపాధ్యాయులుగా సిరజు, ఎంఈఓ గా మధు వ్యవహరించారు. ఇందులో గాయత్రి, మధు, ఉదయ్, సంపత్, వైష్ణవి తదితరులు విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలతో పాఠశాల రంగుల మయంగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్ రావు, ఉపాధ్యాయులు, నాగరాజు, పురుషోత్తం, అంజయ్య, విమల, శిరీష పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
ఆదివారం | 17 మార్చి 2024 | www.navatelangana.com

పలు గ్రామాల్లో సీసీరోడ్లు ప్రారంభం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ఎన్ఆర్ఈజీఎస్ కింద విడుదలైన నిధులతో మండలంలోని మానిక్‌నాయక్‌తాండా, వెంకటాపూర్, కొండాపూర్ మిట్య నాయక్ తండా, తుర్కపల్లితాండా గ్రామాల్లో ప్రతీ గ్రామంలో రూ.5లక్షలతో సీసీ రోడ్లను ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నదన్నారు. మున్ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ చౌహన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి, మాజీ ఎంపిటిసి దత్తు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు తాహెర్, గ్రామ పార్టీ కాంగ్రెస్ నాయకులు మరియు అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు జాతర ఆహ్వాన పత్రం

నవతెలంగాణ-జోగిపేట



జగిపేట పట్టణంలో ఏప్రిల్ 13 నుంచి జరిగే జోగినాథ స్వామి జాతరకు సంబంధించి ఆహ్వాన పత్రాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు డాకూరి శంకర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శనివారం సంగారెడ్డిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలిశారు. జాతరకు సహకరించాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని వినతి చేశారు. కమిటీ సభ్యులు అంబటి రాములు, హనుమంతరావుపేట సందీప్, ఆలయ పూజారి భద్రప్ప, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

439 కేసుల పరిష్కారం

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట కోర్టులో శనివారం నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో 439 కేసులు పరిష్కారమైనట్లు జోగిపేట మున్సిఫ్ కోర్టు జడ్జ్ ధనలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోక్ ఆదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి రాజీయే రాజమార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో పీపీ శ్వేత, ఏజీపీ హరి నారాయణ వర్మ సీనియర్ న్యాయవాదులు నారాయణరెడ్డి, విట్టల్ రెడ్డి, ఎస్. కృష్ణారెడ్డి, అల్లే శ్రీకాంత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్



నవతెలంగాణ-కంగ్టి

అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను కంగ్టి పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. ఎస్ఐ విశ్వజన్ తెలిపిన వివరాల ప్రకారం.. బిచ్కుంద మండలం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా.. కంగ్టి మండల పరిధిలోని ఎడ్లరేగాడితాండా వద్ద పట్టుకున్నట్టు తెలిపారు. ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి జరిమానా విధించామన్నారు. అనుమతులు, పే బిల్లు పర్మిషన్ లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడిలో పోలీసులు కురుమ బిచ్చయ్యా, కనకరాజు పండరి ఉన్నారు.

సిలిండర్ లీక్ ఘటనలో గాయపడిన తాత, మనవరాలు మృతి





నవతెలంగాణ-జహీరాబాద్

ఈనెల 10న గ్యాస్ సిలిండర్ పేలి తీవ్రంగా గాయపడిన ఓ వృద్ధుడు, నాలుగేండ్ల అతడి మనువరాలు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందారు. జహీరాబాద్ ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల పదవ తారీఖున జహీరాబాద్ పట్టణంలోని మాణిక్ ప్రభు వీధిలో గ్యాస్ సిలెండర్ పేలిన విషయం విధితమే. ఆ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఒకే కుటుంబానికి చెందిన ఎరుకలి లక్ష్మన్న(68), కీర్తి(4) తాతా మనువరాలు హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి శనివారం వారిద్దరూ మృతి చెందా రు. చిన్నారి తల్లి సుగుణమ్మ ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

విద్యుత్ఘాతంతో మృత్యువాత పడిన జీవాలకు నష్టపరిహారం

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



నారాయణఖేడ్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో విద్యుత్ఘాతంతో మృత్యువాత పడిన జీవాలకు సంబం ధించి.. 16 మంది రైతులకు విద్యుత్ శాఖ నుంచి నష్టపరిహారం అందింది. ఇందుకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.40,000 చెక్కులను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి తన నివాసం వద్ద అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ సమావేశం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అంజమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సమావేశంలో ఏపీఓ రంగారావు మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 11795 మంది పనిచేస్తున్నారని, 1 కోటి 72 లక్షల కూలీలకు డబ్బులు చెల్లించినట్టు చెప్పారు. మండలంలోని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలని ఇన్చార్జ్ ఎంపీడీవో సురేష్ తెలిపారు. గ్రామాల్లో వేసవిలో తాగునీటి , విద్యుత్ సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ గౌసోదిన్ సభ దృష్టికి తీసుకువచ్చారు. నారాయణఖేడ్ బీదర్ బస్సు సర్వీసులు నడిపించాలని సభ దృష్టికి తెస్తూ.. చీకుర్తి, చాల్కి గ్రామాల ప్రజలు, విద్యార్థులు బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్డబ్ల్యూఎస్ డీఈ సాబేర్ హుస్సేన్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎండాకాలంలో నీటి కొరత లేకుండా చూస్తామన్నారు. కాగా కొంతమంది అధికారులు ఆర్అండ్‌బీ ఏఈ, ఎంఈఓ, పీఆర్ ఏఈ సమావేశానికి గైరాజ్యరయ్యారు. ఎంపీపీ అంజమ్మ, వైస్ ఎంపీపీ గౌసొద్దిన్, ఇన్చార్జ్ ఎంపీడీవో సురేష్, మండల అధికారులు సాబీర్ హుస్సేన్, అర్జున్, రంగారావు, లావణ్య, ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి, మల్లిక, జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ ఉమ్మడి మండలంలో ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్టు మండల విద్యాధికారి డి.అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుల్కల్ మండలంలో 9 ఉన్నత పాఠశాలల్లో 421 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు చెప్పారు. చౌటకూర్ మండలంలో ఐదు ఉన్నత పాఠశాలలో 194 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నా రన్నారు. పుల్కల్ చౌటాకూర్ మండలాల్లో నాలుగు పరీక్ష కేంద్రాల్లో 667 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అయినా చౌటాకూర్, శివంపేట, సింగూరు బాలుర గురుకుల పాఠశాల, బస్వాపూర్ శివారులో ఉన్న ఆదర్శ పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్ ఉంటుందన్నారు. పరీక్షా సెంటర్లలో కనీస మౌలిక వసతులు కూడా ఏరాపటు చేశామన్నారు. పరీక్షల సమయంలో నలుగురు చీఫ్ సూపరింటెండెంట్‌లు, నలుగురు డిపార్ట్మెంట్ అధికారులు, 45 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహిస్తున్నారన్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్‌లకు అనుమతి లేదన్నారు.

రుద్రారం గణపతి ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని రుద్రారం గ్రామంలో ఉన్న శ్రీ గణేష్ దేవస్థానంకు నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటు కు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ ఈఓ పి.మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ ధర్మకర్తల కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ కార్యాలయములో ఈనెల 15 నుంచి 20 రోజుల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

చిన్నచెల్మెడలో పోషణ పక్వాడ ప్రోగ్రామ్

నవతెలంగాణ-మునిపల్లి

పోషణ్ పక్వాడా వారోత్సవాల్లో భాగంగా భాగంగా మండలంలోని చిన్నచెల్మెడ అంగన్‌వాడీ సెంటర్‌లో అంగన్‌వాడీ టీచర్ మీనాక్షి ఆధ్వర్యంలో శనివారం పోషణ పక్వాడ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలోని గర్భిణీలకు శ్రీమంతం, కిశోర బాలికలకు అన్న ప్రసన్న తదితర కార్యక్రమాలు చేశారు. అనంతరం గర్భిణీలు, కిశోర బాలికలు, బాలింతలు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్ శైలజ మాట్లాడుతూ చిరుధాన్యాలలో క్యాల్షియం, ఐరన్, ఫైబర్ తదితర పోషకాలు ఉంటాయని వాటి వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.

కవిత అరెస్టు చట్ట విరుద్ధం

- ప్రాంతీయ పార్టీలపై బీజేపీ కక్ష సాధింపు చర్యలు సరికాదు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు











నవతెలంగాణ-జహీరాబాద్

ఎమ్మెల్సీ కవిత పూర్తిగా చట్ట విరుద్ధమంటూ బీఆర్ఎస్ శ్రేణులు శనివారం పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. దేశంలో ఉన్న ప్రాంతీయ పార్టీలపై కేంద్ర బీజేపీ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం సరికాదని మండిపడ్డారు.

జహీరాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు.. పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్‌తో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి 65పై బస్టాండ్ ఎదుట రాస్తా రోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును, కేంద్ర బీజేపీ ప్రభుత్వ పక్షపాత వైఖరినీ ఖండిస్తున్నామన్నారు. తమకు అనుకూలంగా లేని వ్యక్తులపై కేంద్ర బీజేపీ సర్కార్ వివిధ రకాల దాడులు చేయిస్తున్నదని మండిపడ్డారు. కాగా పోలీసులు ధర్నా స్థలానికి చేరుకుని వారిని అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, పార్టీ జహీరాబాద్ మండలా ధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండలాధ్యక్షులు నర్సింలు, మొగుడంపల్లి మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక క్యాంప్ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా బయలుదేరి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. కవిత అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చోటా భాయ్, బడా బాయ్ ప్రధాని నరేంద్ర మోడీ ఇద్దరు కలిసి కవితను అక్రమ అరెస్టు చేశారని మండిపడ్డారు. అవినీతిపరులంతా బీజేపీలో చేరితే పుణీతులవుతారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ప్రజా కోర్టులో తేల్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరయ్య యాదవ్, నరహరి రెడ్డి, కొండల్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, విజేందర్ రెడ్డి, నరసింహులు, వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, అశ్విన్ కుమార్, చక్రపాణి, జీవి, అజీమ్, జలంధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : ఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ర్యాలీ చేపట్టి.. రాజీవ్ చౌక్‌వద్ద రాస్తారోకో, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐటి, ఈడి, సిబిఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అక్రమ కేసులను ఎత్తివేసేంతవరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షుడు, మండల పార్టీ యువత అధ్యక్షుడు, సోషల్ మీడియా అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేటలోని ప్రధాన రహదారిపై మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాంతీయ పార్టీలను అనగతొక్కేందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. లిక్కర్ స్కామ్‌లో ఎలాంటి సంబంధం లేనప్పటికీ కవితను అక్రమ అరెస్టు చేశారని ఆరోపించారు. కేసీఆర్‌ను దెబ్బతీసేందుకే పార్టీలు పనిగట్టుకుని పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, ఎంపీపీ బాలయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు నాగభూషణం, సంజీవయ్య, బీఆర్ఎస్ నాయకులు సాయి కుమార్, రామాగౌడ్, లింగాగౌడ్, చాపల వెంక టేశం, వీరప్ప, సార శ్రీధర్, శివకుమార్, బస్వరాజ్, వీరారెడ్డి, శంకర య్య, లక్ష్మణ్, విజయ్‌కుమార్, నర్సింలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాలతో పార్టీ శ్రేణులు పట్టణంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టి రహదారిపై బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌లు మాట్లాడుతూ.. ప్రాంతీయ పార్టీలను అణచివేయాలన్నా దుర్బుద్ధితో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితపై అక్రమంగా కేసు నమోదు చేసి, ఇబ్బందులకు గురిచేస్తున్నదని విమర్శించారు. ఆమె అరెస్టు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, బీజేపీలో చేరితే అన్ని కేసులు మాయమవుతాయన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే లేని కేసులు నమోదవుతాయని మండిపడ్డారు. ఈడీ, సీబీఐ కేసులు నమోదైన కరుడుగట్టిన నేరస్తులెందరినో బీజేపీ ప్రభుత్వం వదిలేసిందన్నారు. తమది పోరాడే గుణం ఉన్న పార్టీ అని ఇలాంటి బెదిరింపులకు భయపడమని స్పష్టం చేశారు. న్యాయ పరంగా పోరాటం చేస్తామని, ప్రజల తరుపున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్ గౌడ్, కార్పొరేటర్ పుష్ప నగేష్, అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఏఎంసి మాజీ చైర్మెన్ విజయకుమార్, సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆదర్శ్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అంజయ్య యాదవ్, పరమేష్ యాదవ్, షేక్ హుస్సేన్, నాయికోటి రాజేష్, పాండు, మహమ్మద్ అఫ్జల్, బూన్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ నాయకుల అంతర్మథనం..

- ఎటూ తేల్చుకోలేకపోతున్న ఎంపీ వర్గం నాయకులు
- తెరచాటు రాజకీయాలకు తెర?

నవతెలంగాణ-ఝరాసంగం



జహీరాబాద్ ఎంపీ బీబీ పాటీల్ బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరడంతో ఇప్పటి వరకు ఆయనతో సన్నిహితంగా ఉండి అన్నీ తామై నడిపిన కొందరు బీఆర్ఎస్ నేతల పరిస్థితి ఆడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. అన్నిటికి పెద్దదిక్కుగా ఉన్న తమ అభిమాన నాయకుడు సడన్‌గా బీజేపీ తీర్థం పుచ్చుకోవడంతో తమ పరిస్థితి ఏమిటని ఆ నాయకులు అంతర్మథనం చెందుతున్నారు. ఎంపీ బీఆర్ఎస్‌లో ఉన్నన్నాళ్ళు అన్నీ తామై నడిపిన వీరు ఇప్పుడు ఎలాం టి నిర్ణయం తీసుకోవాలో తెలియక సతమతమౌతున్నారు. ఎం పీ అండతో తాము ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహ రించిన సదరు నాయకుల పరిస్థితి కరువుమంటే కప్పకు కో పం.. విడవమంటే పాముకుకోపం..!అన్నట్లు తయారయింది.

ఝరాసంగం మండలానికి చెందిన కొందరు బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జిల్లా, మండల స్థాయి నాయకులు వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలనే విషయమై తర్జనభర్జన పడుతున్నారు. అందరం కలిసి మూకుమ్మడిగా బిజేపీలో చేరి ఎంపీకి మద్దతుగా నిలబడుదామా లేక ఇదే పార్టీలో ఉండి బీఆర్ఎస్ ప్రకటించిన అభ్యర్థికి సపోర్ట్ చేద్దామా.. లేక మూడో ఆప్షన్‌గా అదే పార్టీలో ఉంటూ తెరవెనుక రాజకీయం నెరుపుదామా అనే డైలామలో ఉన్నట్టు సదరు నాయకుల వ్యవహార శైలి చూస్తే అర్థమౌతుంది. ఇటీవలే మహాశివరాత్రి రోజున మండల కేంద్రంలోని కేతకీ ఆలయాన్ని ఎంపీ దర్శించుకుంటే.. సదరు బీఆర్ఎస్ నాయకులు ఆయన వెంటే ఉండడం అందుకు నిదర్శనం. అంతే కాకుండా మార్చి 11న బీజేపీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో సైతం ఆ నాయకులు పాల్గొన్నట్టు సమాచారం. తమ రాజకీయ భవిష్యత్తుపై చర్చించుకో వడానికి ఈ మధ్య జహీరాబాద్ పట్టణంలో రహస్య సమావేశం నిర్వహించినట్టు తెలుస్తోంది. ఇదంతా ఒక ఎత్తైతే ఈ నాయకులు మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తల నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నట్టు ఆ పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. గత పదేండ్లుగా పార్టీలో, ప్రభుత్వంలో అన్ని విధాల లబ్ది పొందిన నాయకులే ఇలా తయారైతే తమలాంటి సామాన్య కార్యకర్తల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైన కొన్ని రోజులలో జరిగే ఎంపీ ఎన్నికలకు ముందు ఏమౌతుందనేది అర్థమవుతుంది.



సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటకు 150 పడకల ఆసుపత్రికి జీవో జారీ చేయడం పట్ల శనివారం రాత్రి జోగిపేట పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ.. మంత్రి దామోదర్ రాజనర్సింహ జోగుపేటపై ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి పనులకు శ్రీకరం చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నా యకులు ప్రవీణ్, హరికృష్ణ గౌడ్, నాగరాజు, దుర్గేష్, చంద ర్, మధు, సతీష్, రాజశేఖర్, అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారవేత్తలకు ఉపయోగపడేలా డీసీఎంఎస్ షాపింగ్ కాంప్లెక్స్



నవతెలంగాణ-జహీరాబాద్

వ్యాపారవేత్తలకు ఉపయోగపడేలా డీసీఎంఎస్ షాపింగ్ కాంప్లెక్స్‌ను తమ ప్రభుత్వ హాయంలో ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. స్థానిక డీసీఎంఎస్ నిధులతో ఏర్పాటు చేసిన వ్యాపార సముదాయాలను శనివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు చొరువతో జహీరాబాద్ అభివృద్ధికి ఎన్నో నిధులు కేటాయించారని.. డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ చొరవ చూపించినందువల్లనే నూతన వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ ప్రభుత్వం కూడా మిగిలిన వ్యాపార సముదాయాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ సాయిచరణ్, న్యాల్కల్ మండల జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, జహీరాబాద్ మండల అధ్య క్షులు తట్టు నారాయణ, కోహీర్ మండలాధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి డబ్బులు చెల్లించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



2023 సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎన్నికల సామాగ్రి ట్రాన్స్‌పోర్ట్‌కు ఉపయోగించిన ప్రైవేట్ వాహనాలకు.. ఎన్నికలు గడిచి నాలుగు నెలలు కావస్తున్న ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదని వారికి వెంటనే డబ్బులు చెల్లించాలని వాహన యజమానుల తరపున ఆర్డీవోకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల్లో ప్రైవేటు వాహనాలను వాడుకొని నాలుగు నెలలు గడిచిన ఇప్పటి వరకు వాటి డబ్బులు చెల్లించలేని ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వాహన యజమానులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, రాఘవరెడ్డి, జాగృతి జిల్లా నాయకులు అరుణ్ రాజ్ శేరిఖర్, పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సహనానికి చిరునామా మహిళలు

నవతెలంగాణ-సంగారెడ్డి



సహనానికి చిరునామా.. ఓర్పుకు నేర్పు మహిళలు అని.. సమాజంలో మహిళా స్థానం చాలా గొప్పదని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గాంధీ సెంటినరీ స్కూల్‌లో టీపీటీఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మర్రి ప్రశాంతి అధ్యక్షతన శనివారం మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న పిల్లల మానసిక స్థితులను ఎరిగి.. పెరిగేటట్టు చేసేది కేవలం మహిళలు మాత్రమే అన్నారు. నిద్ర లేసిన నుంచి నిద్ర పోయేవరకు నిత్య శ్రామికురాలు మహిళలు అని కొనియాడారు. సమాజంలో విద్యా విలువలు నూరి పోసేది మహిళలే కాబట్టి విద్యా సమాజాన్ని నిర్మించేందుకు మహిళా టీచర్లు చాలా అవసరమన్నారు. ప్రముఖ డాక్టర్ ఏ. విజయ లక్ష్మి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం హక్కుల దినోత్సవంగా ప్రారంభమయ్యాయి. స్త్రీ హక్కుల సాధనకు ఈ సంబరాలు ఉపయోగపడాలన్నారు. కౌన్సిలింగ్ సైకలాజిస్ట్ శైలజ విస్సమ్ శెట్టి, పేరెంటింగ్ కోచ్ విజయ లక్ష్మి మాట్లాడుతూ.. ఆధునిక యుగంలో పిల్లలు ఎక్కువగా సెల్‌ఫోన్ వినియోగిస్తూ విలువైన సమయాన్ని కోల్పోతున్నారన్నారు. ప్రతీ తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపడం వల్ల.. సెల్‌ఫోన్‌లకు పిల్లలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఈ మహిళా సదస్సులో జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, సోమశేఖర్, సునీతా ఖన్నఉపాధ్యక్షులు నాసర్ పటేల్, విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శులు భవాని, మల్లికార్జున్, రాంతీర్థ్ నర్సింలు, గీతామాలిని, రాధా, మాధురి, హేమలత, రాధారాణి, రాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్




మండలంలోని మీర్ఖాన్‌పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కూలి వెంకయ్య కుమారుడు కూలి లక్ష్మణ్ వివాహం స్వగ్రామంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఎన్.యాకోబు, ఉపసర్పంచ్ తనయుడు రాజు, నాయకులు కుమ్మరి లక్ష్మయ్య, జహంగీర్ పటేల్, మేదర సత్తయ్య, కూలి సురేష్, రవి, కోరుడు సాయిలు, ముప్పిడి శేఖర్, చాకలి బాలు, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా అక్రమ కట్టడాలు

నోటీసులిచ్చినా పట్టించుకోని వైనం..

నవతెలంగాణ-కొండాపూర్




మండలంలోని మాందాపూర్ గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 101, 102, 103, 104, 105, 125, 126, 127, 128, 129లో ఉన్నటువంటి ఓ వెంచర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. కనీసం పంచాయతీ అధికారుల అనుమతి కూడా లేకుండా నిర్మాణాలు సాగిస్తున్నారని మండిపడుతున్నారు. బహుళ అంతస్తులు నిర్మించొద్దని ప్రభుత్వం నుంచి నోటీసులు పంపించినా.. వెంచర్ నిర్వాహకులు మాత్రం అంతా షరామామూలే అన్నట్టు అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు కేవలం పేరుకే అధికారులు నోటిసులు పంపిస్తున్నారని.. నోటీసుల వల్ల ఆ బడాబాబులకు ఒరిగేది ఏమీలేదని విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాల వ్యవహారంలో ప్రభుత్వ నిబంధనలను బడాబాబులు ఏ మాత్రం పట్టిం చుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



అధికారు లు చూసీచూడనట్టు వ్యహరిం చడం పలు అనుమానాలకు తావిస్తోందని.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పట్టణాలకు ధీటుగా గ్రామాలభివృద్ధి

నవతెలంగాణ-పుల్కల్



పట్టణాలకు ధీటుగా గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక శ్రద్ధ వహించి.. ప్రతి గ్రామంలో సీసీం రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ చౌటకూర్ మండలా ధ్యక్షుడు నత్తి దశరథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. బీఆర్ఎస్ గత పదేండ్లలో చేయలేని పనులను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే చేసి చూయించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక శ్రద్ధతో అందోల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతు న్నారన్నారు. సింగూరును అన్ని విధాల అభివృద్ధి చేయడమే కాకుండా.. ప్రాజెక్టు వద్ద టూరిజం నిర్మించేందుకు ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, AT SANGAREDDY

Successon. O.P.No. 03 of 2024

Between :

1. Veeragalla Balaiah ...Petitioner

AND

1.Bank Manager of APGVB, Others
2. To whomsoever it may concern and another

... Respondents

NOTICE

Please take notice that, the Petitioner herein Veeragalla Balaiah have filed the above O.P. praying above Hon'ble Court to issue succession certificate as the successor of late his parents Viragala Pentaiah and Viragala Chinna ballamma.,R/o. H.no.1-92/1, Pedakanjarala village , Patacheru Mandal, Sagareddy District., and the same is posted on 21.03.2024, before the above said court, and any persons who are having any objections may appear either in person or through counsel, on the above said date and court.

// BY ORDER OF THE COURT //

A.Ambareesh
Advocate
Sangareddy

అయోధ్య కర సేవకులకు ఘనంగా సన్మానం

- హాజరైన సంగ్రా మహారాజ్ ,మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవతెలంగాణ-నర్సాపూర్



అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం పోరాటం చేసిన కర సేవకులకు శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి ,గురువారెడ్డిల ఆధ్వర్యంలో శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ సమీపంలో ఉన్న ఓ ఫంక్షన్ హాల్ లో శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి సన్మానం చేశారు . ఈ కార్యక్రమానికి శక్తిపీఠం సంగ్రామ్ మహారాజ్, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కర సేవకులు బిక్షపతి, బడంపేట రామస్వామి, గిరీష్ రెడ్డి, సంఘ సేవకులు మల్లేశం, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్, బాలరాజ్ , రాజేందర్, సంఘసాని సురేష్ ,ఎల్లం ,ఆకుల రాజయ్య ,బాల్ రెడ్డి, వెల్మకన్నె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరిమితి దాటిన వాహనాల పత్రాలను రెన్యువల్ చేసుకోవాలి



నవతెలంగాణ- టేక్మాల్

కేంద్రంలో రోడ్డు రవాణా వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాసరావు మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేపట్టారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహన చట్టం ప్రకారం సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఇన్సూరెన్స్, వాహన పత్రాలు, ఫిట్నెస్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానా విధించారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన వాహన ట్యాక్సీని సకాలంలో చెల్లించి రసీదు పొందాలని సూచించారు. టాక్సీ చెల్లించని వాహనదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నా భర్త ఆచూకీ చెప్పండి..?



నవతెలంగాణ-టేక్మాల్

నా భర్త ఆచూకీ చెప్పండి అంటూ శనివారం ఓ మహిళ టేక్మాల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి వేడుకుంది. మండల పరిధిలోని పాల్వంచ గ్రామాన్ని చెందిన పాల్వంచ నీరజ భర్త భూమయ్య ఈ నెల 14వ తేదీ నుంచి కనిపించడం లేదని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. 15వ తేదీన మామ పాల్వంచ రామయ్య పొలం వద్దకు వెళ్లి చూడగా అక్కడ బైకు నిలిపి ఉందని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. కుటుంబ సభ్యులు భార్య నీరజ కలిసి బంధువులకు తెలిసిన వారికి ఫోన్లు చేసి భర్త కోసం ఆరా తీయడం జరిగిందన్నారు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చింది అన్నారు. భర్త ఇంటి నుండి వెళ్లేటప్పుడు గీతల షర్టు జీన్ ప్యాంటు ధరించి ఉన్నాడు అన్నారు. టేక్మాల్ ఏఎస్ఐ తుక్కయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

పోలీస్ అంటే ప్రజలకు భరోసా



నవతెలంగాణ- కౌడిపల్లి

పోలీసులంటే ప్రజలకు భరోసాగా ఉండాలని నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేంద్ర బలగలతో మండలంలోని కౌడిపల్లి, వెల్మకన్నె, తిమ్మాపూర్, గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ జాన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాబోయే లోక్సభ ఎన్నికల్లో ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలందరూ ఎలాంటి గురికా వద్దన్నారు. మూఢనమ్మకాలు నమ్మద్దని ఆయన తెలిపారు. ఎస్సై రంజిత్ రెడ్డి, కానిస్టేబులు బాలయ్య సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడు రాజుకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- హవేలీ ఘనపూర్

మండలంలోని బురుగుపల్లిలో చేపల చెరువు విషయంలో యువకుడు కొల్లూరు రాజు చెరువులో మునిగి మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎస్ఎంఆర్ యువసేన అధినేత నీలం మధు ముదిరాజ్ స్పందించి ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు శనివారం మెదక్ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు మానెగండ్ల రామకిష్టయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పుట్టి అక్షయ్, మహిళా అక్షరాలు బోయిని అరుణ, బోయిని ప్రభాకర్ ,ప్రధాన కార్యదర్శి పడిగే స్వరూప గౌరవ అధ్యక్షులు భీమని శ్రీనివాస్, ఎస్ ఎం ఆర్ యువసేన నాయకులు సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్ ముదిరాజ్, వీరబోయిన సాయి ముదిరాజ్, బూరుగుపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు. బూరుగుపల్లి గ్రామ సుతారి సంఘం రూ.5 వేల ఆర్థిక సహాయం కొల్లూరి రాజు కుటుంబానికి ందజేశారు.

నియమాలు సరే...! నిబద్ధత ఎక్కడ...??

- గౌతపూర్ పాఠశాలలో సమయపాలన పాటించని పలువురు ఉపాధ్యాయులు




నవతెలంగాణ-చిలిపిచేడ్

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి నియమ నిబంధనలు, విలువలు తెలియజేసే ఉపాధ్యాయులే విధులను పాటించకుండా వారికి నచ్చిన వేళలకు విధులకు హాజరవడం శోచనీయం. ఒంటిపూట బడులను శుక్రవారం నుండి ప్రారంభించగా చిలిపిచేడ్ మండలంలోని గౌతాపూర్ గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం పాత పద్ధతిలో నే పాఠశాలకు హాజరవటం గమనార్హం. మండల పరిధిలోని గౌతపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా విధులకు ఇష్టానుసారంగా హాజరవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. త్వరలోనే విద్యార్థులకు వార్షిక పరీక్షలు ఉంటాయని అయినా ఉపాధ్యాయులు ఉదయం ఎనిమిది గంటలకు ఉంటే సమయానికి రాకుండా వారికి నచ్చిన వేళలో వస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

రాజీయే రాజమార్గము

- జాతీయ లోక్ అదాలత్‌లో 1400 కేసులు పరిష్కారం
- మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ బి ప్రియాంక



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 1400 కేసులు పరిష్కారం చేసినట్టు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి బి ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని అన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్ లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవద్దన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసు, రవాణా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు లోక్అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్ అస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సుధ బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి, యామిని కోర్టు సిబ్బంది పోలీసు సిబ్బంది వివిధ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు ఆర్డీఎఫ్ పాఠశాల

- జెడ్పీ చైర్పర్సన్ రోజా శర్మ



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

క్రమశిక్షణ విలువలు మంచి బోధనతో కూడిన ఆర్ డి ఎఫ్ పాఠశాలగా పేరు పొందిందని జడ్పీ చైర్పర్సన్ రోజా శర్మ అన్నారు. శనివారం నారాయణరావుపేట మండల పరిధిలోని మాటిండ్ల ఆర్డిఎఫ్ పాఠశాలలో 25 వార్షికోత్సవ సందర్భంగా మనబడి రజ తోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభను ఆకట్టుకున్నారు. అనంతరం జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి పాఠశాలకు తలిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఎఫ్ సి ఓ ఓ సవితదతే మినాన్ సెక్రెటరీ కిరణ్ అడ్డాల, డైరెక్టర్ ఆమ్రపాలి, సీఈవో వందిత రావు, సర్పంచ్ కొంగరి నారాయణ, ప్రధానోపాధ్యాయులు నర్సింగోజు విష్ణుమూర్తి , ఉపాధ్యాయులు

సాగునీరందక..పశువుల మేతకు ఆశలపంట

- గూడెం గ్రామంలో పశువుల మేతగా వరిపైరు

నవతెలంగాణ-బెజ్జంకి: మండలంలోని పలు గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి పంటలకు సాగునీరందడం లేదు. ఆరుగాలం కష్టపడి సాగుచేసిన రైతన్నల ఆశలపంటలు ఎండుతున్నాయి.మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఓ రైతు సాగుచేసిన వరిపైరుకు సాగు నీరందక ఎండిపోతోంది. దిక్కుతోచని స్థితిలో ఎండిపోతున్న వరిపైరును రైతు పశువులకు మేతగా వినియోగించడం శనివారం నవతెలంగాణకు కనపడింది.

ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- ఎన్నికల వ్యయ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి
- అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టేందుకు చర్యలు
- ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

పార్లమెంట్ ఎన్నికల విధులను అధికారులు నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై తీసుకోవాల్సిన చర్యలపై ఏఆర్ఓలు, ఏఈఆర్వో లు ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని సెక్షన్ 28 ప్రకారం భారత ఎన్నికల కమిషన్ పరిధిలో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతి అంశంలోనూ అధికారుల పారదర్శకత స్పష్టంగా కనిపించాలని, ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీను గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, సి-విజల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వలెన్స్ బృందాలు నగదు, ఇతర ఆభరణాలు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించ వద్దని సూచించారు. ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలన్నారు. వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు ఎన్నికల నేపథ్యంలో జరిగే ప్రతి రాజకీయ సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియోగించిన వాహనాలు, కుర్చీలు, స్టేజి, సౌండ్ ఏర్పాట్లు , భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డ్ చేయాలని అన్నారు.అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తరువాత ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఎట్టి పరిస్థితుల్లోని ఎన్నికల విధుల్లో అలసత్వం వహించ రాదన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల వారి చేపట్టే విధుల వివరాలు గురించి తెలియజేశారు. మెదక్ ఏఆర్ఓగా ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఏఆర్ఓగా జగదీశ్వర్ రెడ్డి ఆర్డిఓ, ఈవీఎం మేనేజ్మెంట్ మోడల్ ఆఫీసర్ గా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ ఆఫీసర్ గా జడ్పీ సీఈఓ సిహెచ్ ఎల్లయ్య ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీని నియమించారు. ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గా తూప్రాన్ ఆర్డీవో ఎం జైచంద్రారెడ్డి, బ్యాలెట్ పేపర్ పోస్టర్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ గా శ్రీనివాసరావు, కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ ఆఫీసర్ గా డిఎం సివిల్ సప్లై హరికృష్ణ ఉంటారని, శాంతి భద్రతల పరిరక్షణ నోడల్ ఆఫీసర్‌గా అడిషనల్ ఎస్పీ మహేందర్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా విద్యాశాఖ అధికారి డి. రాధా కిషన్, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గా గోపాల్, సిడిఓ సైబర్ సెక్యూరిటీ అండ్, ఐటి నోడల్ ఆఫీసర్ గా ఏడి మత్స్య శాఖ అధికారి నరసింహారావు వ్యవహరిస్తారని స్వీప్ పిడబ్ల్యుడి నోడల్ ఆఫీసర్ గా జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ ఉంటారని, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ ఆఫీసర్గా జిల్లా ఆడిట్ అధికారి జి రాకేష్ ఉంటారని, నోడల్ ఆఫీసర్ ఫర్ మీడియా డిపిఆర్ఓ రామచంద్ర రాజు వ్యవహరిస్తారని, ఎలక్ట్రో రోల్ రోల్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, ఓటర్ హెల్ప్ లైన్ 1950 నోడల్ ఆఫీసర్గా జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ఉంటారని, అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా పౌరసరఫరాల అధికారి సిహెచ్ బ్రహ్మారావు, పోలింగ్ వెల్ఫేర్ నోడల్ ఆఫీసర్ గా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పన నోడల్ ఆఫీసర్ గా సర్దార్ సింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి విధులు నిర్వహిస్తారన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాల్ని ఆచరిస్తూ పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్, ఏఆర్ఓ లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యం డెలివరీ వేగవంతం చేయాలి

- పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహన్



నవతెలంగాణ-మెదక్: ఖరీఫ్ 2023-24 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి వేగవంతంగా డెలివరీ చేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహన్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాదు నుండి జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు, జిల్లా మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీఫ్ 2023-24 సీజన్ కి సంబంధించి సీఎంఆర్ బియ్యం ఎఫ్సిఐ కి డెలివరీ మరియు రబీ 2022-23 సీజన్ కి సంబంధించి టెండర్ అయిన ధాన్యాన్ని వేగంగా అప్పగించాలని తెలియజేశారు. రోజు వారి బియ్యం పంపిణీ పై సమీక్ష చేసి నివేదికలు అందజేయాలని అదనపు కలెక్టర్లకు, పౌర సరఫరాల అధికారులు మరియు జిల్లా మేనేజర్లకు కమిషనర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. జిల్లాల్లోని మిల్లర్లు బియ్యం డెలివరీ వేగవంతం చేసి వానాకాలం ధాన్యం బియ్యం అప్పగించాలని, టెండర్ పూర్తి అయిన యాసంగి రబీ 2022-23 ధాన్యం వెనువెంటనే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని, బియ్యం డెలివరీలో జిల్లాలను ముందు వరుసలో నిలపాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మరియు జిల్లా మేనేజర్, సివిల్ సప్లై కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించలేదని సీసీ రోడ్డు పనులు అడ్డుకున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులు



నవతెలంగాణ-కౌడిపల్లి

ప్రోటోకాల్ పాటించడం లేదని కొట్టాల గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డిని ప్రారంభించ కుండా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు శనివారం అడ్డుకున్నారు. ప్రభుత్వ అధికారులు లేకుండా ఓటమి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాజిరెడ్డితో ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, పంచాయతీరాజ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి ఏ ఒక్కరు లేకుండా ప్రారంభించడం సరైనది కాదని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రెండు గంటలపాటు గొడవకు దిగారు. అధికారంలో లేని రాజిరెడ్డికి సీసీ రోడ్లు ప్రారంభించడానికి ఏమైనా జీవో కాపీ ఉందా అంటూ అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి గొడవ జరుగుతుండగానే సిసి రోడ్డు నిర్మాణం కు కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోయారు. గ్రామస్తులకు బిఆర్ఎస్, బిజెపి నాయకులకు రెండు గంటల పాటు గొడవ జరిగింది. ఎస్సీ కాలనీ అభివృద్ధి చెంద వద్దనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎస్సీలమని చిన్న చూపు ఎందుకు మాపై కక్ష కట్టారా అని ఎస్సీ కాలనీవాసులు బీఆర్ఎస్ నాయకులను నిలదీశారు. బీఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళ ఇంట్లో ఎవరిని అడగకుండానే ఇష్టం వచ్చినట్లు రోడ్లు వేసుకొని పెత్తనం చెలాయించారని ఎస్సీ ప్రజలకు బీఆర్ఎస్ నాయకులకు మధ్య గొడవ జరిగింది. ఏది ఏమైనా రోడ్డు పనులు అడ్డుకుంటే సహించేది లేదని ఎస్సీ కాలనీ ప్రజలు ఆరోపించారు.

రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలి

- రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు.



నవతెలంగాణ-నర్సాపూర్

రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చే పార్టీలకే పార్లమెంట్ ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ శివారులో వెలసిన జల హనుమాన్ ఆలయం వద్ద రైతన్న ఇంకా ఎన్నాళ్లు అప్పుల బ్రతుకులు అనే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేసిన పంటలు ఎండిపోయినందున ప్రభుత్వం వెంటనే వాటిని గుర్తించి నష్టపరిహారం చెల్లించాలన్నారు . రైతులకు ఎటువంటి షరతులు లేకుండా బ్యాంకుల ద్వారా ఐదు లక్షల రుణాలు అందించాలన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మూడు రేట్లు మద్దతు ధర రూ.4200 ప్రకటించాలన్నారు . వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలన్నారు. రైతులను పట్టించుకోని ప్రభుత్వాలను రైతులు పాతాళానికి తొక్కేస్తారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పత్రాల యాదగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మల్ల మైసయ్య యాదవ్, ఉపాధ్యక్షులు మాచునూరు శ్రీశైలం యాదవ్, కార్యదర్శి నర్సారెడ్డి, కార్యదర్శి పత్రాల ప్రభు గౌడ్ వివిధ మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నియామకం



నవతెలంగాణ-నార్సింగి

పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పర్యవేక్షణ కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీల నియామకం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళి మోహన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కమిటీలో ప్రతి తరగతి నుంచి ఆయా తరగతులలో చదివే ఇద్దరు విద్యార్థుల తల్లుల ను అధ్యక్షులతో పాటు 15 మందిని సభ్యులుగా చేర్చుకున్నారు. జెడ్పీ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల వివరాలను మురళి వివరించారు. మైలారం అనితను కమిటీ అధ్యక్షురాలిగా, దొంతి సుమిత్ర, జహీరా బేగం, అజీమా బేగం, టీ రేణుక, నాగమణి, లక్ష్మి, హఫీజా బేగం, ఆర్ మంజు, కే ప్రమీల, సబీహా బేగం, లక్ష్మీ, సుల్తానా, ఎం నాగరాణి, డీ లక్ష్మి, ఆర్ కవిత లను కమిటీ సభ్యులుగా నియమించారని పేర్కొన్నారు. పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను ఉపయోగంలోకి తేవడం, బాలికల కోసం అదనపు మరుగుదొడ్లు నిర్మించడం, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలతో పాటు పాఠశాల పరిసరాలలో పారిశుధ్యం, విద్యా వసతులు వంటి పనులను సక్రమంగా నిర్వహించేలా పర్యవేక్షించడం ఈ కమిటీ నియామక ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, ఐకేపీ సీసీ శంకర్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు



నవతెలంగాణ-నార్సింగి

పదవ తరగతి పరీక్షలు ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్నందున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళి మోహన్, నార్సింగి పంచాయితీ కార్యదర్శి వెంకటేష్‌లు విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయుడు మురళి మోహన్ మీడియాతో మాట్లాడుతూ నార్సింగి ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో నార్సింగి ఉన్నత పాఠశాల నుంచి 92 మంది, శేరిపల్లి ఉన్నత పాఠశాల నుంచి 21 మంది మొత్తం 113 మంది కి పరీక్షలు నిర్వహించ నున్నారని పేర్కొన్నారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులకు అవసరమైన పెన్నులు, స్కేలు, పరీక్ష ప్యాడ్లు ఇదివరకే అందించామని, అలాగే పరీక్ష హాలు లో విద్యార్థుల కోసం కూర్చోవడానికి సౌకర్యంగా ఉండేందుకు డెస్క్ లతో కూడిన బెంచీలను ఏర్పాటు చేశామని, త్రాగు నీరు మొదలగు అన్ని వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9:30 నుంచి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని, సైన్స్ పరీక్షలు 26, 28 మార్చ్ న ఉదయం 9:30 నుంచి 11 గం వరకు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, ఎంఎన్ఓ రామకృష్ణ, ఐకెపి సీసీ శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై మండలంలో నిరసన కార్యక్రమాలు

నవతెలంగాణ-నార్సింగి : శుక్రవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను ఈడీ అరెస్ట్ చేయడం పై రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నిరసనలు వ్యక్తం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం పిలుపు మేరకు పార్టీ నేతలు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రమైన నార్సింగి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జెడ్పీటీసీ బానాపూరం కృష్ణా రెడ్డి, ఎంపిపి చిందం సబిత రవీందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మండల కేంద్రమైన నార్సింగి పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు వద్ద సర్వీసు రోడ్డు పై బైఠాయించి నల్ల కండువాలు ధరించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మీడియా తో మాట్లాడుతూ ఎమ్మెల్యే కొత్త ప్రభకర్ రెడ్డి పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును కేవలం రాజకీయ కుట్ర కోణంగా పెట్టిన ఈడీ కేసులో అరెస్టు చేశారని మండిపడ్డారు. కేసు దర్యాప్తు లో అన్ని విధాలుగా సహకరిస్తున్నా అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ది పొందడం కోసం మాత్రమే కవితని అక్రమంగా అరెస్ట్ చేశారని, బీఆర్ఎస్ పార్టీ పై కక్ష సాధింపు చర్యగా అరెస్టును పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ఒక్కరోజు ముందు అరెస్ట్ చేయడం ఆలోచింప చేసే విషయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని అనగదొక్కడానికే ఈ అరెస్టు చేశారని, బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని, ఎంతగా అనచి వేయాలని చూస్తే అంతలా పైకి వస్తామని, తాము ఎలాంటి భయాలకు లోనూ కామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవితకు పార్టీ కార్యకర్తలు, నాయకులు తోడుంటామని, బీజేపీ చర్యలను తిప్పికొట్టి, ఖచ్చితంగా పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ నుంచి అన్ని స్థానాలలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీపతి రావు, పెద్ద తాండా అధ్యక్షుడు బాషా నాయక్, మాజీ వార్డు సభ్యులు ఫరీద్, గణేష్, జీవన్, నాయకులు శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుదీప్ గౌడ్, నర్సింగ్ రావు, ముజీబ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం




నవతెలంగాణ- నిజాంపేట

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ ఆర్య వైశ్యుల కోసం సీఎం రేవంత్ రెడ్డి 100 రోజుల పాలనలో ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. గత పాలకులు ఆర్యవైశ్యులకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ ఆర్య వైశ్యులను గుర్తించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా అధ్యక్షులు మైనంపల్లి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా గౌరవాధ్యక్షులు సుధా మల్లేశం, మండల అధ్యక్షులు చేరివిరాల ప్రవీణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు చీకోటి వెంకటేశం, కార్యవర్గ సభ్యులు పందిరి భూమయ్య, ప్రకాశం, గంగాధర్, గందే రాములు, లింగమూర్తి, కృష్ణమూర్తి, ఆతీష్, వీరమల్లు బాలయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశోధనల పట్ల దృష్టి పెట్టాలి

- ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ డి. శైలజ



నవతెలంగాణ-నర్సాపూర్

విద్యార్థులు పరిశోధనల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ డి శైలజ అన్నారు శనివారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ప్రదర్శన 2 వ ఎడిషన్ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఐసిటి శాస్త్రవేత్త డాక్టర్ డి శైలజ హాజరై ఈ సందర్భంగా విద్యార్థుల ను ఉద్దేశించి అమె మాట్లాడుతూ విద్యాసంస్థల్లో అనువాదం పరిశోధన ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులు ఇతర బ్రాంచ్ విద్యార్థులతో కలిసి పోవాలని సూచించారు .ప్రాజెక్టులలో అత్యాధునిక ఆధారిత పరిశోధనలను ప్రారంభించాలని స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు .అనంతరం బి వి ఆర్ ఐ టి కళాశాల డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ పరిశోధన పర్యావరణ వ్యవస్థ అధ్యాపకులు విద్యార్థులు పరిశోధన విజయాలను హైలెట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజయ్ దూబే ,కళాశాల హెచ్వోడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఔరంగాబాద్ తండాలో మొక్కజొన్న పొలంలో పంట కోత ప్రయోగం


- జిల్లా గణాంక అధికారి బద్రీనాథ్



నవతెలంగాణ- హవేలి ఘనపూర్

మండల పరిధిలోని ఔరంగాబాద్ గ్రామంలో రైతు కేతావత్ రాజు మొక్కజొన్న పొలంలో పంట కోత ప్రయోగం కార్యక్రమాన్ని జిల్లా గణాంక అధికారి బద్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 5/5 మీటర్ల విస్తీర్ణం లో పంట కోత ప్రోయోగము జరుపగా, 11.926 కిలోల దిగుబడి జరిగిందని జిల్లా గణాంక అధికారి బద్రీనాథ్ తెలిపారు. ఈ పంట కోత ప్రయోగాల ఆధారంగా జిల్లా, రాష్ట్ర దిగుబడులను అంచనా వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ డివిజనల్ ఉపగణాంక అధికారి వెంకటేష్, సహాయ గణాంక అధికారి సురేష్, హవేలీ ఘనపూర్ మండల గణాంక అధికారి భార్గవి, రైతు కేతావత్ రాజు, రైతులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్ల పెళ్లికి పుస్తెమట్టెల అందజేత



నవతెలంగాణ- నిజాంపేట: మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన వడ్ల నాగరాజు దుర్గమనుల కూతురు శ్వేత వివాహానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగరాజు పుస్తె మట్టే లను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల పెళ్లికి పుస్తే మట్టేలను అందజేయడం నాకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాకి రాజయ్య, కరుణాకర్ రెడ్డి, రాగుల బాబు, కటికే మల్లేశం, తుమ్మల కనకయ్య, నంద్యాల యాదవ రెడ్డి, సతీష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కొమ్మూరి

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లద్నూరు గ్రామం నుండి వంగపల్లి వరకు మట్టి రోడ్డు నిర్మాణం కోసం కోటి రూపాయలు నిధులు ప్రభుత్వం కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.5 లక్షల సీసీ రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా పాలన పై దృష్టి సారించి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ ముస్త్యాల దామోదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము రవి, దాసరి పద్మా రెడ్డి, మాజీ సర్పంచులు జీడి కంటి సురేష్, రామడుగు బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు పూల కనకయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక విద్య వైపు మొగ్గు చూపాలి

- లైయన్ జి. ఆర్ సూర్యరాజు

నవతెలంగాణ-మర్కుక్: విద్యార్థులు పాలిటెక్నిక్, ఐటిఐ లాంటి కోర్సులు చదువుకుంటే త్వరగా ఉద్యోగం సంపాదించవచ్చని లైయన్ జి. ఆర్ సూర్యరాజు అన్నారు. శనివారం మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు హాల్ టికెట్లను మర్కుక్ తాజా మాజీ అచ్చంగారి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు విద్య అనే ఆయుధంతోనే పేదరికాన్ని తొలగించవచ్చన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత చదువులు చదివి ఉద్యోగ, వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్ అమర్ నాథ్ రావు, ఉపాధ్యాయులు యం. రమణారావు , ఆర్. శ్రీనివాసరావు, కవిత, నరహరి ప్రసాద్, భూజాత, పద్మా రెడ్డి, విధ్యాధర్ రెడ్డి, రమేష్, సంతోష, రజినీ, సిద్దయ్య , కృష్ణ , భ్రమరాంబ , విద్యార్థినీ విద్యార్థులు, తదితరులున్నారు.

ఒంటి పూట బడి సర్క్యులర్ విడుదల సీఐటీయూ పోరాట ఫలితమే

నవతెలంగాణ -దుబ్బాక

సీఐటీయూ పోరాట ఫలితంగానే అంగన్వాడీ కేంద్రాల్లో ఒంటిపూట బడి నడపాలని ప్రభుత్వం నిర్ణయించిందని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి అన్నారు. శనివారం అంగన్వాడీ ప్రాజెక్టు స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం కొన్నేళ్లుగా పోరాటాలు నిర్వహిస్తునబీప్పా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. మార్చి 12 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహించామన్నారు. కొన్నేళ్లుగా వేసవి సెలవులు అంగన్వాడి సెంటర్లకు ఒక్క పూట కొరకు అనేక పోరాటాలు చేసినందున్నే ఐసీడీఎస్ రాష్ట్ర అధికారులు ఒక పూట బడి కోసం సర్క్యులర్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఇది సీఐటీయూ పోరాట ఫలితమే అని గుర్తు చేశారు. అదే విధంగా మే నెలలో నెల రోజుల పాటు సంపూర్ణంగా ఆయా టీచర్ లకూ సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చి అధికారం కోల్పోయిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. పైగా అంగన్వాడీ సెంటర్లలో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టడం అంటే అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేయడం తప్ప మరోటి కాదని విమర్శించారు. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచి ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ ప్రభుత్వం ఐసీడీఎస్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని, అందులో భాగంగానే బడ్జెట్‌లో 60 శాతం నిధులను తగ్గించి ఐసీడీఎస్ నిర్వీర్యానికి కుట్రలు పన్నుతుందని విమర్శించారు. దేశంలో పౌష్టికాహార లోపంతో 100 కోట్ల మంది బాధపడుతున్నారని అంతర్జాతీయ సర్వేలు చెబుతున్నా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి మాత్రం చెవికెక్కడం లేదని విమర్శించారు. ఐసీడీఎస్‌ను బలోపేతం చేస్తే తప్పా పౌష్టికాహార లోపాల నుంచి అధిగమించడం అసాధ్యమని ఈ ప్రభుత్వానికి గుర్తు చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులను ఉద్యోగులను మోసం చేయడానికి కేంద్ర ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పడానికి కార్మిక వర్గం సిద్ధమవుతుందని హెచ్చరించారు. వచ్చే ఎన్నికలలో కార్పొరేట్, మతతత్వ విధానాలతో పరిపాలిస్తున్న బీజేపీ ని అధికారం నుంచి తప్పించాలని లేకుంటే దేశానికి,రాజ్యాంగానికి కూడా పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఎస్.లక్ష్మి, కోశాధికారి పద్మ, సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.భాస్కర్, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్లు నాగరాణి, మంజుల, బాల్ లక్ష్మి, వసంత, విజయ, అనిత, మాధవి, ఏసుమని, భూలక్ష్మి, బసవరాణి, సురేఖ పాల్గొన్నారు.



నూతన ఆవిష్కరణలకు ప్రోత్సహం

నవతెలంగాణ-సిద్దిపేట



కేంద్ర ప్రభుత్వం విద్యార్థులలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో భాగంలో స్థానిక ప్రతిభా డిగ్రీ కళాశాల కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. గత సంవత్సర కాలం నుండి నూతన ఆవిష్కరణలపై పరిశోధన చేసినందుకుగాను వీరిని కేంద్ర ప్రభుత్వం టాస్క్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. సైబర్ క్రైమ్ అంశాలపై నూతన వెబ్ సైట్‌ను వీరు రూపొందించారు. ఈ నూతన ఆవిష్కరణను ఢిల్లీలో ఈ నెల 20న వివిధ రాష్ట్రాల ప్రతినిధుల ముందు ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ మా ప్రతిభ డిగ్రీ కళాశాలలో నిరంతరం నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహించిన మూలంగా ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వంశీ, సోహెల్, అసద్, కార్తిక్, హృతిక్‌లను కళాశాల ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

కర్కపట్లలో విద్యుత్ అంతరాయం

- మర్కుక్ విద్యుత్ ఏఈ సుధీర్

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో సబ్ స్టేషనులో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ ఏఈ సుధీర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కర్కపట్ల గ్రామం సబ్ స్టేషనులో మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపివేయటం జరుగుతుందన్నారు. కావున రైతులు, ప్రజలందరూ గమనించి, సహకరించ గలరని కోరారు.

పోషక పక్షోత్సవాలపై అవగాహన

నవతెలంగాణ-తొగుట



ఎనిమియా లోపాన్ని అధిగమించడానికి పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ అంతూల్ అన్నారు. శనివారం మండలంలోని గుడికందుల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషక పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాల ప్రముఖ్యత గురించి వివరించారు. ఎనిమియా లోపాన్ని తగ్గిం చడానికి భోజనంలో పోషక ఆహార పదార్థాలు తీసుకోవాలని తల్లులకు, బలంతలకు, గర్భిణీలు సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బలం తలు, తల్లులు, తార, వనజ, ఆయమ్మ, దేవమ్మా ఉన్నారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-దుబ్బాక



పట్టణంలోని ఒకటో వార్డు మారెమ్మగడ్డ వద్ద నూతనంగా నిర్మించిన అంజనేయ స్వామి దేవాలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వేడుకగా జరిగింది. డిప్యూటీ కలెక్టర్ ఎన్.వై.గిరి వార్డు కౌన్సిలర్ నిమ్మ రజిత దంపతుల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రజిత డిప్యూటీ కలెక్టర్ ఎన్.వై.గిరి దంపతులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు.ఎమ్మెల్యే వెంట 11 వ వార్డ్ కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజమౌళి పలువురున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మండలం అభివృద్ధి.

- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌ఛార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-తొగుట



మండలంలో విద్యాపరంగా పాఠశాలలు, కళాశాలలలో మౌలిక వసతుల కల్పన కోసం అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌ఛార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాంపూర్ జూనియర్ కళాశాలకు రూ. 75 లక్షల, మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ విద్యాలయానికి రూ. 27 లక్షలు, తుక్కాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద పాఠశాలకు రూ 14.70 లక్షలు వ్యయంతో ప్రహరీ గోడల నిర్మాణం కోసం స్థానిక ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ముత్యంరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న సమయంలోనే మండలాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. తిరిగి మళ్ళీ కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి రావడంతో మండలాన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్, మాజీ సర్పంచులు చెరుకు విజయ్ రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, బుర్ర అనిత నర్సింహులు గౌడ్, కొంగరి నర్సింలు, మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య యాదవ్, ఫిషర్మెన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి, జిల్లా నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి, భూస నిరంజన్ రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, ఉప్పలయ్య, జీడిపల్లి స్వామి, లింగాల కృష్ణ, అన్సార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, కుర్మ సంఘం మండల అధ్యక్షుడు దేవు నూరి పోచయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మండలంలో ఎంపీ బండి ప్రజాహిత యాత్ర

- పలు అభివద్ది పనులకు రూ.13 లక్షల మంజూరు పత్రాలందజేత

నవతెలంగాణ-బెజ్జంకి



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేపట్టిన ప్రజాహిత యాత్ర శనివారం బెజ్జంకి మండల పరిధిలోని లక్ష్మీపూర్, బేగంపేట, గుండారం, బెజ్జంకి, దాచారం గ్రామాల్లో సాగింది.అయా గ్రామాల్లోని కాశీ లింగేశ్వర స్వామి ఆలయం, ఆనందయ్య మఠం,శ్రీ లక్ష్మీనరసింహ స్వామి,శ్రీ రామచంద్ర ఆలయాలను బండి సంజయ్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.అయా ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎంపీకి శాలువ కప్పి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. లక్ష్మీపూర్ గ్రామంలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయాలని గౌడ సంఘం అధ్వర్యంలో వినతిపత్రమందశారు.గుండారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సాన వేణు తిరిగి బీజేపీలో చేరాడు.ఎంపీ బీఆర్ఎస్ నాయకుడికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు,కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మహిపాల్ రెడ్డి,నాయకులు అజయ్ వర్మ,అనిల్ రావు,గైని రాజు,సంగ రవి,బండిపెల్లి సత్యనారాయణ ఉన్నారు. లక్ష్మీపూర్, బేగంపేట, గుండారం, బెజ్జంకి గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహలకు ఎంపీ బండి సంజయ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బండి సంజయ్ తన నిధుల నుండి లక్ష్మీపూర్ గ్రామంలోని కాశీ లింగేశ్వర స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.1.5 లక్షలు, బేగంపేట గ్రామంలోని ఆనందయ్య మఠం, పోచమ్మ ఆలయ అభివృద్ధికి రూ.3.5 లక్షలు, గుండారం, బెజ్జంకి యాదవ సంఘాల అభివృద్ధి పనులకు రూ.3.5 లక్షలు, దాచారం ప్రభుత్వోన్నత పాఠశాల మూత్రశాలల పనులకు రూ.4 లక్షల మంజూరు పత్రాలను ఎంపీ అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో రూ.2.5 లక్షలు,దాచారంలో రూ.4 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎంపీ బండి సంజయ్ జెడ్పీటీసీ కడగండ్ల కవిత, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

పేదింటి ఆడ బిడ్డ పెళ్లికి పుస్తెమట్టెలు అందచేత

నవతెలంగాణ-చేర్యాల:

మండలంలోని కడవేర్గు గ్రామం పేద కుటుంబానికి చెందిన గంధమాల వెంకటయ్య-మల్లవ్వ కూతురు సంతోషి వివాహానికి శనివారం కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్, చేర్యాల మండల కేంద్రానికి చెందిన బచ్చు మురళి పుస్తె మట్టెలను అందజేశారు.

దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెడుతున్న మోడీ

నవతెలంగాణ-మద్దూరు



దేశ సంపదను అదాని, అంబానులకు ప్రధాని మోడీ దోచిపెడుతున్నాడని మద్దూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా శనివారంమద్దూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో నిస్వార్థంగా ప్రజల కోసం పని చేస్తున్న కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టేందుకే ప్రధాని మోడీ కావాలనే ఎమ్మెల్సీ కవితను ఈడి అధికారులతో అరెస్టు చేయించడం దుర్మార్గమన్నారు. ప్రధాని మోడీ దేశ సంపదను తన స్నేహితుడైన అదానికి దోచిపెడుతున్నాడని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దూల్మిట్ట మండల ప్రధాన కార్యదర్శి బర్మా రాజ మల్లయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు చొప్పరి సాగర్ ముదిరాజ్, మాజీ సర్పంచులు ఊట్ల రవీందర్ రెడ్డి, జీడికంటి సుదర్శన్, ముక్క కనకయ్య మాజీ ఉప సర్పంచ్ మేక మాధవి గోపాల్. గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం, చెవిటి మహేష్, సాయిలు, నాయకులు బొప్పా నాగయ్య, కాసర్ల కనకరాజు, పుప్పాల కనకయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

- ప్రారంభించిన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి

నవతెలంగాణ-దుబ్బాక



పట్టణంలోని బస్టాండ్ ఎదుట శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమైన సందర్భంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు సీఐటీయూ దుబ్బాక మండల కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం అభినందనీయమన్నారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో అంబలి కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించడం జరిగిందని గుర్తు చేశారు. సీఐటీయూ కార్మిక సంఘం కార్మికుల హక్కుల కోసం నిరంతరంగా సమరశీల పోరాటాల్ని నిర్వహిస్తుందన్నారు. అనేక రకాల హక్కులను సాధించి పెట్టిన చరిత్ర సీఐటీయూకు ఉండదన్నారు. దేశంలో ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ప్రజలను ఆదుకోవడం కోసం అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించిన చరిత్ర సీఐటీయూ కి ఉండని గుర్తు చేశారు. నిరంతరం ప్రజలలో భాగమై పనిచేస్తున్న సంఘం సీఐటీయూను ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ యొక్క చలివేంద్రాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఎండాకాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రత పెరిగిందని రాబోవు రోజుల్లో మరింత ఎండలు తీవ్రం అయ్యే అవకాశముందన్నారు. ప్రభుత్వం నుంచి కూడా మంచి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.భాస్కర్, సీఐటీయూ నాయకులు సాజిద్,రాజు,సాధి క్, వసంత, మంజుల, రజియా, విజయ, శారద, చంద్రకళ, బాబాయ్, స్వరూప, సంతోష పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడండి

- మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్

నవతెలంగాణ-గజ్వేల్



పార్లమెంట్ ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు కష్టపడి మెదక్ పార్లమెంట్ స్థానాన్ని బీజేపీకి దక్కే విధంగా కృషి చేయాలని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు ఆయనను గజ్వేల్ నియోజకవర్గ సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గజ్వేల్ నియోజకవర్గంలో 60 వేల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. అదే పద్ధతిలో పార్టీ కార్యకర్తలు కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయని దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో మరోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా మల్కాజిగిరి ఏరియాలో గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ కార్యకర్తలకు కుటుంబ బంధాలు ఉంటే బీజేపీకి అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. బంధుమిత్రులకు సమాచారం ఇచ్చి బీజేపీకి ఓటు వేయాలని సూచించాలన్నారు. బీజేపీ గెలిచే అత్యధిక స్థానాల్లో ఎల్కాజిగిరి, మెదక్ పార్లమెంటు స్థానాలు కూడా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మనోహర్ యాదవ్, దాసరి ఐలయ్య, మన్నె శ్రీనివాస్, రామ్ రెడ్డి, సంపత్ రెడ్డి, రాములు, శశిధర్ రెడ్డి, నత్తి శివకుమార్ ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చేర్యాల



మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు బీడీ కాలనీలో రూ.5 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులను శనివారం వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య ఆధ్వర్యంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు దూడం వెంకటేశం, జిల్లా పీఆర్‌ఓ గోనె కిషన్ రావు, ఉపాధ్యక్షులు గోనె బిక్షపతి, తౌట రవీందర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, కౌన్సిలర్స్ చెవిటి లింగం, తుమ్మల పల్లి లీలా సంజీవులు, పార్టీ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, వెలుగల శ్రీనివాస్, అల్లం శ్రీను అంబాల శ్రీను, దామోదర్, సన్నీ, ముస్త్యాల యాదగిరి, పట్టణ యూత్ అధ్యక్షులు బుడిగే రమేష్, వెంకటేష్,నాయకులు ఆగం రెడ్డి, శ్రీకాంత్, పాల లక్ష్మి నారాయణ, అవుశెర్ల యాదయ్య పచ్చిమడ్ల వెంకటయ్య, తడక లింగం, అంబాల బుచ్చిరాములు, వెలగల దుర్గయ్య ప్రసాద్, కాజా, కాటం మల్లేశం, కాటం శ్రీనివాస్, నాగుల వెంకటేశం, చందు, గౌస్, వెంకటేష్ బీడీకాలనీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత

నవతెలంగాణ-మర్కుక్



మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటును అందిస్తోందని ఎంపీడీవో అఫ్జలొద్దీన్, ఐకెపి ఏపీఎం కిరణ్ అన్నారు. శనివారం మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన నుచ్చు నవనీతకు పీఎంఎఫ్ఎంఈ కింద రూ.2.45 లక్షల విలువ చేసే పిండి, కారం, పసుపు, అల్లం వెల్లుల్లి పట్టే మిషన్ షాపును గ్రామ ప్రత్యేక అధికారి నాగేందర్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాలకు తొలి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సంఘంలో సభ్యులుగా లేని వారికి సైతం అవకాశం కల్పిస్తుందన్నారు. పిండి గిర్ని, పసుపు, పచ్చళ్ల తయారీ, ఆయిల్ మిల్లు, చాక్లెట్లు, బిస్కెట్లు, స్వీట్లు, పలు రకాల పిండి వంటలు, పాల కేంద్రం, బేకరీ పదార్థాలు, ఇతర తినుబండారాలు తయారు చేసే పరిశ్రమలను ఏర్పాటు చేసుకునే మహిళా సంఘాల సభ్యులకు 35 శాతం రాయితీ కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని అర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, పంచాయతీ కార్యదర్శి విద్యా వికాస్ రెడ్డి, ఐకెపీ సీసీ కవిత, వివోఏ బాలమణి, అధ్యక్షురాలు కవిత, నాయకులు బిక్షపతి, కృష్ణ,టిపి నరేష్ పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కొత్త మార్కెట్ యార్డు వద్ద చలి వేంద్రాన్ని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ పిలుపు మేరకు పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా వనితక్లబ్ చలివేంద్రం ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు ఈ సంవత్సరము వాణి అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర మండల పారాయణం, గో సేవ, పుస్తెమట్టెలు పంపిణీ, యాచకులకు చెద్దర్ల పంపిణీ, అత్యవసర పరిస్థితులలో రక్తదానము , పాఠశాల విద్యార్థులకు అల్పాహారము, అన్నదానము, లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ జిల్లా స్థాయిలో వనిత క్లబ్ కు మంచి గుర్తింపు తెస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివకుమార్, రీజియన్ 3 చైర్పర్సన్ మంకాల శ్రీనివాస్, జోన్ చైర్మన్ తోడుపునూరి కృష్ణవేణి, అధ్యక్షురాలు వాణీ, ప్రధాన కార్యదర్శి కొండూరి మాధవి, కోశాధికారి చింత రజని, పి ఆర్ ఓ సోమ మంజుల, పూర్వ అధ్యక్షురాలు యాద వాసవి, జిల్లా కోఆర్డినేటర్ పుల్లూరి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షుడు యాద శ్రీనివాస్, గ్రీటింగ్స్ చైర్మన్ మర్యాల వీరేశం, యాద రాజు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీ,కాంగ్రెస్ లను చిత్తుగా ఓడించాలి

నవతెలంగాణ-దుబ్బాక



ఈడీ, ఐటీ పేరిట ఉద్యమ బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధిస్తున్న బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు.కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు అరాచకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని,వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.శనివారం దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో సిద్దిపేట-రామయంపేట జాతీయ రహదారిపై ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు.బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,మాజీ సర్పంచ్ పోతనక రాజయ్య,బుచ్చయ్య,ఉప సర్పంచ్ రవిచారి,శ్యామ రవి,బీఆర్ఎస్ నాయకులు చింతల కృష్ణ,బండి మురళి గౌడ్,పూజారి చంద్రం,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యం సరఫరా చేయడం సరికాదు

- రేషన్ డీలర్ పై చర్యలు తీసుకోవాలన్న గ్రామస్తులు

నవతెలంగాణ-మిరు దొడ్డి



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ దుకాణం నుంచి అక్రమంగా సరఫరా చేస్తున్నారని గ్రామస్తుల ఫిర్యాదుతో అధికారులు స్పందించారు. అక్బర్‌పేట, భూపల్లి మండలం రుద్రారం గ్రామంలోని రేషన్ దుకాణంలో డీలర్ నాగభూషణం తన ఇష్టానుసారంగా బియ్యం సరఫరా చేస్తున్నారని ఫిర్యాదు వచ్చిందని పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ రాజిరెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో విచారణ చేపట్టి గ్రామస్తుల వాంగ్మూలాన్ని సేకరించరించారు. ఈ నెల 14వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో రేషన్ దుకాణం నుండి బియ్యం తరలించగా గ్రామస్తులు పట్టుకొని ఉన్నతాధికారులకు సమాచారం వచ్చిందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ దుకాణాలను నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదే విషయంపై ఉన్నతాధికారులకు నివేదికను అందజేస్తామని వెల్లడించారు. వీరి వెంట గ్రామస్తులు రాజు మురళి సురేష్ ఎల్లం వెంకట్ పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ -సంగునూరు



ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నా పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం మూడు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. గట్లమల్యాల(19), అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ (83) పదో తరగతి విద్యార్థులకు అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో (102), అంక్షాపూర్ (14), మగ్దుంపూర్ (13), నంగునూరు (76) విద్యార్థులకు నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (103), బద్దిపడగ (09), నర్మెట కేజీబీవీ (35), నర్మెట (67), పాలమాకుల (21), రాజగోపాల్ పేట (26) విద్యార్థులకు రాజగోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (158) పరీక్షలు రాయనున్నారు. ఈ విద్యా సంవత్సరంలో 363 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో వసతులు కల్పించడం జరిగిందన్నారు. పరీక్షలకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్‌లను, డిపార్ట్మెంట్ ఆఫీసర్‌లను, ఇన్విజిలేటర్‌లను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

బీఆర్ఎస్ పై బీజేపీ కక్షసాదింపు చర్యలు

నవతెలంగాణ-మర్కుక్



బీజేపీ కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ నాయకుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం అప్రజాస్వామికమని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరు రాందాస్ గౌడ్, అత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్‌రెడ్డితో కలసి ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బీఆర్ఎస్ పార్టీ నాయకుల పై దాడులు నిర్వహిస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికలలో లబ్ది పొందడానికే బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై ఈడీ దాడులు నిర్వహించటం జరుగుతుందన్నారు.


భాస్కర్‌ను పరామర్శించిన మాదాసు



నవతెలంగాణ -గజ్వేల్

మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్‌కు ఇటీవల గుండె ఆపరేషన్ అయిందని తెలుసుకున్న గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. శనివారం గజ్వేల్ పట్టణంలో భాస్కర్ ఇంటికి వెళ్లి ఆపరేషన్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో నాయకులు నర్సింగరావు, రవీంద్రరావు, రమేష్ గౌడ్, ఉమర్, దుర్గయ్య ఉన్నారు.

పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ -దుబ్బాక: పట్టణంలోని 18వ వార్డులో మార్కండేయ దేవాలయం వద్ద శనివారం పద్మశాలి సమాజం అధ్యక్షులు గాజుల తిరుపతి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పద్మశాలీ కుంటుంబాలు ఆర్థికంగా రాజకీయంగా చాలా వెనుకబాటుకు గురైన వారిని ఆదుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజం సభ్యులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని జిల్లా అధికారి మీద చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్



నవ తెలంగాణ-సిద్దిపేట

సమయపాలన పాటించని జిల్లా అధికారి కవిత మీద చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్ అధికారులను కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ ఉమాదేవికి కవితపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎస్సీ శాఖ డీడీ కవిత సమయపాలన పాటించడం లేదని, హాస్టల్ లో ఉన్న విద్యార్థులకు అనుగుణంగా తమకి నెలనెలా మామూలు ఇవ్వాలని, సిద్దిపేట తాలూకా ఆఫీసర్ ద్వారా వసూలు చేయడం జరుగుతుందని ఆరోపించారు. గతంలో పనిచేసిన సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణతో ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ ల పేర్లమీద, బెస్ట్ అవైలబుల్ లబ్ధిదారుల దగ్గర వేలాది రూపాయలు వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రమోషన్ లో ఎస్సీ కార్పొరేషన్ కు వెళ్లిన సత్యనారాయణ, తిరిగి ఎస్సీ డిపార్ట్మెంట్‌లో నే ఉంటూ, ఇతర సిబ్బందిని బెదిరిస్తున్నాడని తెలిపారు.

ఎస్సీ హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలి

- ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుకొండం సంజీవ్ కుమార్



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి కిరాయి భవనంలో ఎస్సీ హాస్టల్లో దాదాపు 100 మంది పైగా విద్యార్థులు ఉన్నారు. రెండు గదులతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు హాస్టల్ కు నూతన భవనం ఏర్పాటు చేయాలని, శిథిలావస్థలో ఉన్న ఎస్సీ హాస్టల్ ని కూలగొట్టి నూతనంగా హాస్టల్ నిర్మించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మండల కార్యదర్శి వినోద్ మండల గణేష్ రమేష్ సురేష్ స్వామి అరుణ్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు

- పటిష్టంగా కోడ్ అమలు
- 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్
- ప్రతి ఒక్కరు ఓటు హక్కు వియోగించుకోవాలి
- విలేకర్ల సమావేశంలో కలెక్టర్ క్రాంతి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ చంద్రశేఖర్, మాధురి, జిల్లా ఎస్పీ రూపేష్ లతో కలిసి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె ఎన్నికల నిబంధనలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. శనివారం నుండి ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చాయన్నారు అన్ని పార్టీల నాయకులు అభ్యర్థులు తప్పనిసరి ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రచారానికి, సభలు సమావేశాల నిర్వహణకు ఎన్నికల కమిషన్ రూపొందించిన సువిధ ఆప్ లో అనుమతులు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు సుమారు రెండున్నర నెలలపాటు ఎన్నికల కోడ్ జిల్లాలో అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల కు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18 న వెలువడనున్నట్లు తెలిపారు . ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు 26వ తేదీన స్క్రూటీని నిర్వహించనున్నట్లు తెలిపారు. 29 వరకు ఉపసంహరించుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు. మే 13న పోలింగ్ ఉంటుందని తెలిపారు. జూన్ 4 న ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ , అందోల్ , జహీరాబాద్ , సంగారెడ్డి , పటాన్చెరువు అసెంబ్లీ నియోజకవర్గం పరిధి లో ఓటర్లు మహిళలు ,పురుషులు 14,18,688, మంది ఓటర్లు, ట్రాన్స్ జెండర్స్ 139, సర్వీస్ ఓటర్లు 353 మంది ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని తెలిపారు. జూన్ ఆరవ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే వివిధ పార్టీల అభ్యర్థులు నాయకులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సహాయ ఎన్నికల అధికారులుగా ఆయా రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారులను ఎన్నికల సంఘం నియమించినట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్కు ముందే ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరువాలన్నారు. ఎన్నికల ఖర్చులన్నీ ఆ బ్యాంకు ఖాతా నుండి ఖర్చు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం సూచించిన రికార్డులను మెయింటైన్ చేయాలని ప్రతి వారం ఎన్నికలకు సంబంధించిన ఖర్చు వివరాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలన్నారు ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాలను ప్రత్యేక షాడో టీం లను ఏర్పాటు చేసి వీడియో రికార్డులు చేసి ఎన్నికల అధికారులు రికార్డు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు

ఖర్చు 95 లక్షల వరకు పరిమితివిదించిందని తెలిపారు .

అభ్యర్థి, అధికారులు నమోదు చేసే రికార్డులు రెండిటినీ సరిచూడన ఉన్నట్లు తెలిపారు. సభలు సమావేశాలకు తప్పనిసరి సువిధ యాప్ లో దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలన్నారు సభలో ఒక సమావేశాలకు పోలీస్ శాఖ అధికారులు ఇచ్చే ఎన్వోసీ తప్పనిసరి అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకే పత్రికా ప్రకటనలు వీడియో టెలికాస్టింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలన్నారు సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికలలో ప్రలోభాలకు పాల్పడి రాజకీయ నాయకులు పార్టీల వివరాలను సామాన్య ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే అభ్యర్థులకు అనర్హత వేటుపడే అవకాశం ఉందన్నారు. లిశాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రూపేష్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా పోలీస్ సూపర్డెంట్ రూపేష్ తెలిపారు. నిబంధనల మేరకు 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లొద్దని సూచించారు . ఎక్కువ డబ్బు తీసుకెళ్లేవారు ఆ డబ్బుకు సంబంధించిన ప్రతి వివరాలు దగ్గర ఉంచుకోవాలన్నారు సాధ్యమైనంతవరకు నిర్ణీత మొత్తం డబ్బు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయొద్దని, కులాలు మతాల పేరిట ప్రజలను విడగొట్టి రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ఎందుకు అన్ని వర్గాల ప్రజలు రాజకీయ నాయకులు సహకరించాలన్నారు దరఖాస్తు చేసుకుంటే నిబంధనల మేరకు సభలు సమావేశాలకు అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

కవిత అరెస్టు కక్ష సాధింపు చర్య

నవతెలంగాణ-మెదక్

ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం, అక్రమం, అనైతికమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ శనివారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ దగ్గర అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి ఈడి డౌన్ డౌన్, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిజేపీ కుట్రలో భాగమే కవిత ఈడి అరెస్టులు అని మండిపడ్డారు. అక్రమ అరెస్టు పై పిటిషన్ వేస్తామని, సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా కావాలనే కవితని అరెస్ట్ చేశారన్నారు. ఈ అరెస్టును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, న్యాయపరంగా పోరాడతామని పేర్కొన్నారు. పోరాటాలు తమకు కొత్తకాదని, తమ పార్టీ పుట్టిందే ఉద్యమంలో అని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవితను ఈడి అరెస్టు చేయడం దురదృష్టమైన సంఘటన అని, దీన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19న సుప్రీంకోర్టులో కవిత వేసిన పిటీషన్ పెండింగ్లో ఉండగా ఇంట్లో చొరబడి సోదాలు చేసి అరెస్టు చేసి ఇబ్బందికర పరిస్థితులను నెలకొల్పారన్నారు. మహిళ అని చూడకుండా అరెస్టు చేయడం చాలా అనుమానిషమని, శని, ఆదివారాలు కోర్టుకు సెలవులు ఉంటాయి కాబట్టి అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎంపీ ఎలక్షన్లు వస్తున్నాయని కుట్ర పూర్వక రాజకీయం చేయడం జరిగిందని ఆరోపించారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తుందని కావాలనే కేసీఆర్ ఎలక్షన్లో ఇబ్బంది పెట్టాలని కవితను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్, హవేళిఘనపూర్, రామాయంపేట పార్టీ అధ్యక్షులు అంజగౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్ వసంత్ రాజ్, లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు రాగి అశోక్ లింగారెడ్డి, బొందుల కృష్ణ, కిష్టయ్య, చంద్రం, శ్రీహరి, బాలరాజు కిషన్, మెహన్, సాయిలు, లింగం,సతీష్ రావు, రామచంద్ర రెడ్డి, సాయ గౌడ్, యామి రెడ్డి, రమేష్ ఫుల్ సింగ్, కిరణ్ జుబేర్, చాంద్ పాషా, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసిందని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ నర్సాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఐటీ, ఈడీ, సీబీఐ ప్రతిపక్ష పార్టీలను అణిచివేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తుయన్నారు. బీజేపీకి తెలంగాణలో స్థానం లేదని ఆమె అన్నారు. ఇలాంటి అక్రమ కేసులు ఎత్తివేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటాలు కొనసాగిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్ ,జిల్లా నాయకులు చంద్ర గౌడ్, మన్సూర్, సంతోష్ రెడ్డి, జెడ్పిటిసి బాబ్యానాయక్, మేఘమాల, కవిత అమర్ సింగ్, ఆంజనేయులు, ఎంపీపీలు రాజు నాయక్, మంజుల కాశీనాథ్, కల్లూరి హరికృష్ణ, నర్సింలు, మండల పార్టీల అధ్యక్షులు భోగ శేఖర్, రమణ గౌడ్, సారా రామా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి ,నాయకులు పంబల బిక్షపతి, సత్యం గౌడ్, నాగేష్ ,తొంట వెంకటేష్, జ్ఞానేశ్వర్ ,సూరారం నరసింహులు, షేక్ హుస్సేన్, దావూద్ ఖాన్, రామ్ చందర్, ఆంజనేయులు గౌడ్, శివకుమార్, ప్రవీణ్ ,జగదీశ్వర్, సేనాధిపతి, రవి, జితేందర్ రెడ్డి ,సుదీప్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు కక్ష సాధింపు చర్య అని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నల్ల జెండాలతో నిరసన తెలిపారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఎవరిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టి కేసులు పెట్టలేదని గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ కుట్ర చేసి కవితను అరెస్టు చేయించారని విమర్శించారు. దేశంలో అనేక మంది అనేక విషయాల్లో అక్రమాలకు పాల్పడితే పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం కవిత విషయంలో అతిగా ఆలోచించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక అరెస్టులు చేశారని తమకు అరెస్టులు కొత్త కాదన్నారు. కోట్లాది రూపాయల లూటీ చేసిన వాళ్లు అడ్డంగా దొరికినా వారిని వదిలి పెడుతున్న కేంద్ర ప్రభుత్వం లిక్కర్ కేసు కుంభకోణం పేరుతో కవితను అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకపోవడం సిగ్గుచేటన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ అభివృద్ధికి కృషి చేశారని దీంతో పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల సానుభూతి ఉందని భావించిన కేంద్ర ప్రభుత్వం ఈ సంఘటనకు పాల్పడిందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. కవితను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, ఎంపీపీలు అమరావతి, పాండు గౌడు, జెడ్పీటీసీ పంగ మల్లేశం, రామచంద్రం యాదవ్, సుగుణ దుర్గయ్య, లతారమేష్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, వెంకటేశం గౌడ్, వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్రావు, నవాజ్ మీరా, దయాకర్ రెడ్డి, గంగిశెట్టి రవీందర్, గుంటుక రాజు, దుర్గాప్రసాద్, చందు, మల్లేశం యాదవ్, జుబేర్ భాష, నరసింహారావు, మాజీ సర్పంచ్ నరేష్, తోట శ్రీనివాస్, శేఖర్ గుప్తా, ఆకులు దేవేందర్, నిమ్మరమేష్, జాఫర్ ఖాన్, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ- దుబ్బాక

కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం దుబ్బాకలో బీఆర్ఎస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు.ఈ ధర్నాలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్,దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

ఎమ్మెల్సీ, భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడం హేయమైన చర్య అని భారత జాగృతి సిద్దిపేట జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిటిషన్ సుప్రీంకోర్టులో వుండగానే, కోర్టు తుదితీర్పు రాకముందే శుక్రవారం దాడులు జరిపి కవితను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కవిత ను విడుదల చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

నవతెలంగాణ-చేర్యాల

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు ను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప శ్రీధర్ రెడ్డి, చేర్యాల ఎంపీపీ కర్ణాకర్, పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం కౌన్సిలర్లు చంటి, సతీష్ , నాలుగు మండలాల యూత్ అధ్యక్షుడు శివగారి అంజయ్య,బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు,బి ఆర్ఎస్వి మండల అధ్యక్షుడు రాజశేఖర్, ఎంపీటీసీ యాదగిరి, మాజీ సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, నాయకులు కందుకూరి సిద్ధి లింగం,చింతల పరశురాములు, సిద్దులు గౌడ్, నర్ర ఐలయ్య, శ్రీశైలం, బిక్షపతి, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

ఎమ్మెల్సీ కవితను రాజకీయ ప్రేరేపితమంగా అక్రమ పద్ధతిలో అరెస్ట్ చేయడం అన్యాయమని జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ అన్నారు. కవిత అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీల పిలుపు మేరకు భారీ ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, వంగ నాగి రెడ్డి, ఐదు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీలో చేరితే అన్ని కేసులు మాయమవుతాయన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే లేని కేసులు నమోదవుతాయని మండిపడ్డారు. ఈడీ, సీబీఐ కేసులున్న కరుడు గట్టిన నేరస్తులెందరినో బీజేపీ ప్రభుత్వం వదిలేసిందన్నారు. ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసులున్న వాళ్లు, మర్డర్ కేసులున్న వాళ్లు కూడా బీజేపీ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారన్నారు. ఏ నేరం నిరూపణ కాకున్నా కవితను రాజకీయ కక్షతో అరెస్టు చేయించారనాష్ట్రరు. విచారణకు కవిత అన్ని విధాలా సహకరించారని పేర్కొన్నారు. ఆమె ఫోన్లు ఇవ్వాలని అడిగిన వెంటనే ఆమె ఈడీ అధికారులకు ఇచ్చారని తెలిపారు. ఓవైపు కవిత పిటిషన్ సుప్రీం విచారణలో ఉందని, అందులో ఏ నిర్ణయమూ ఇంకా వెలువడక ముందే అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడంలో మోడీ అన్ని హద్దులు చెరిపేశారన్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు కవితను అరెస్టు చేయడం ద్వారా బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మస్థయిర్యం దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు. నోటిఫికేషన్ వచ్చే ఒక రోజు ముందు అరెస్టు చేయడంలో ఆంతర్యం ఏమిటని వారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కవితను అరెస్టు చేయాలని రాష్ట్ర బీజేపీ నాయకులు చేసిన డిమాండ్‌కు ఈడీ స్పందించడం ఏమిటని నిలదీశారు. ఈడీ, సీబీఐ వంటి కేంద్ర విచారణా సంస్థలను బీజేపీ నడుపుతుందని ఆరోపించారు. స్వతంత్ర సంస్థలా కాకుండా బీజేపీ అనుబంధ సంస్థలా మారాయన్నారు.























నవతెలంగాణ -నంగునూరు

ఎమ్మెల్సీ కవితను 24 గంటల్లో విడుదల చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ సర్కార్ చర్యలను వ్యతిరేకిస్తూ ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, మండల యువజన అధ్యక్షులు కందికట్ల కిషన్, నాగిళ్ల రవీందర్, దేవులపల్లి నితిన్, దేవులపల్లి నరసింహ, దమ్మగళ్ళ బాలయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

నరేంద్ర మోడీ రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని, సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగానే ఈడి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి గత మూడు సంవత్సరాల నుండి కవితపై అభియోగం మోపి మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని,నిజ నిజాలు తేలకముందే సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగానే అరెస్టు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, నాయకులు రంగారెడ్డి, జీవన్ రెడ్డి, భార్గవ్, శ్యామ్, స్వామి, రాజు, మురళి గౌడ్, దయాకర్ రెడ్డి, రాజు గౌడ్, ప్రశాంత్, స్వామి, సందీప్ రెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి

ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం సిగ్గుచేటని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఆడుతున్న ఒక డ్రామా అని విమర్శించారు.

అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు కవిత అరెస్టుకు నిరసనగా రాస్తారోకో చేపట్టారు. ధర్నాలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీపై బిజెపి, కాంగ్రెస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. వెంటనే ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు జీడిపల్లి రవి, మల్లారెడ్డి, శ్రీనివాస్, కైలాసం పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయడం కక్షపూరిత చర్య అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్, బి అర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగం మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు బొజు రమాదేవి రవీందర్, బోజ్జ హరీష్, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు అన్వర్, చిట్టి గోపాల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక రైతులకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం



- రిజర్వాయర్ ఏర్పాటుకు కొమ్మూరి కృషి

నవతెలంగాణ-కొమురవెల్లి

స్థానిక రైతుల పొలాలకు నీళ్లు ఇవ్వకుండా తపాస్ పల్లి రిజర్వాయర్ నీటిని సిద్దిపేట కు తరలించి ఈ ప్రాంత రైతులకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని చేర్యాల, మద్దూరు ,కొమురవెల్లి, దుల్మిట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాలతో రిజర్వాయర్ లోకి నీటి విడుదల కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంత రైతుల అవసరాలను పట్టించుకోకుండా రిజర్వాయర్ నీటిని స్వార్థంతో సిద్దిపేటకు తరలించారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి చేర్యాల నియోజకవర్గ రైతుల అవసరాల కొరకు అప్పటి ఎమ్మెల్యే కొమ్మూరి కృషితోనే రిజర్వాయర్ నిర్మాణం సాధ్యమైందని గుర్తు చేశారు. రిజర్వాయర్లో నీటి నిల్వలు అడుగంటాయని తెలుసుకున్న కొమ్మూరి అధికారులను నీటిని విడుదల చేయాలని ఆదేశించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీ కవితా కనకరాజు, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, నాయకులు చొప్పరి మల్లేశం, చెట్కూరి కమలాకర్, మల్లం బాలయ్య, కామెడీ జీవన్ రెడ్డి, పుట్ట రమేష్ ,కిషోర్, మల్లం శేఖర్ శ్రీనివాస్ పలు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఆటో ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- రాయపోల్

ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన ముత్యంగారి నాగరాజు అతని భార్య ముత్యంగారి బాల లక్ష్మి వీరి కూతురు ముత్యంగారి వైష్ణవి ముగ్గురు ద్విచక్ర వాహనంపై గజ్వేల్ కి వెళ్తున్నారు. గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన మహమ్మద్ వాహత్ పాష ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. ప్రతిరోజులాగే గజ్వేల్ నుంచి దౌల్తాబాద్ వెళ్తున్నాడు. రాయపోల్ గ్రామ శివారుకు రాగానే ఎదురెదురుగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. దీంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముత్యంగారి నాగరాజు తీవ్రంగా గాయపడ్డాడు. కుడి కాలు, కుడి చేయి విరిగిపోయాయి. అతని భార్య బాల లక్ష్మి, కూతురు వైష్ణవి కూడా తీవ్ర గాయాల పాలయ్యారు.ఆటో డ్రైవర్ వాహత్ పాషాకు కూడా గాయాలు కాగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108 వాహనంలో హుటాహుటిన చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





'ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి'

నవతెలంగాణ-మిరుదొడ్డి

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్, ముత్యాల భూపాల్ అన్నారు శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డప్పు చెప్పు వృత్తిదారులకు 2000 రూపాయల పెన్షన్ను ఇవ్వాలని సపాయి కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయంగా అవకాశాలు కల్పించాలని కోరారు. మిరుదొడ్డి మండల మాదిగలు ఐక్యంగా ఉండాలని జాతి అభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరారు ఎమ్మార్పీఎస్ టీఎస్ మేడి పాపన్న గారి నాయకత్వంలో త్వరలో చలో హైదరాబాద్ కు సిద్ధం కావాల్సిందిగా పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు సదస్సును జయప్రదం చేయడానికి మండలాల మాదిగలు సిద్ధం కావలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర కార్యదర్శి సిద్ధిని రాజ మల్లయ్య మాదిగ , రాష్ట్ర సహాయ కార్యదర్శి బొంబాయి వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షుడు లింగాల కృష్ణ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహులు జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయిలు మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి లింగాల స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ ఓ నాటకం

నవతెలంగాణ-దుబ్బాక

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు పై ఆమె తండ్రి మాజీ సీఎం కేసీఆర్ స్పందించకపోవడం గమనార్హమని, ఆమె అరెస్ట్ ఓ నాటకమని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆరోపించారు. ఈ అరెస్టు ప్రక్రియ మోడీ, కేసీఆర్ డ్రామాలో ఓ భాగమేనని విమర్శించారు.శనివారం దుబ్బాకలో విలేకరులతో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకే మోడీ, కేసీఆర్ కలిసి ఇలాంటి నీచపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని వారంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ మానస

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామంలో సిసి రోడ్డు పనులను హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ శనివారం ప్రారంభించారు. జిల్లాల గడ్డ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లావుడ్యా స్వరూప లింగమూర్తి, లావుడియా రజిత తిరుపతి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ మండలంలోని బల్లు నాయక్ తండాలో తాగు నీటి ఎద్దడి తీర్చేందుకు శనివారం హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ బోరు పంపును ప్రారంభించారు. ఎంపి నిధుల నుండి బోరు బావుల తవ్వకాల పనులను ప్రారంభించారు. భూక్యతండాలో బోరు, బల్లు నాయక్ తండాలో ఆరో వార్డులో రెండు బోర్లను, గ్రామంలో హైమాస్ లైట్ల ఏర్పాటు కోసం రూ .4 లక్షల రూపాయల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షునిగా రవీందర్ గౌడ్

నవతెలంగాణ-కొండపాక

కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడిగా కొండపాక మండలం జప్తి నాచారం గ్రామానికి చెందిన వడ్లకొండ రవీందర్ గౌడ్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి ఇచ్చిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 1 వ వార్డుకు చెందిన ములుగు రాములు (65) అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకొని వారి కుటుంబానికి సానుభూతి తెలిపిన మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి సిపి రోడ్డు నిర్మాణం కొరకు ఆదేశాల మేరకు. ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ బొగ్గుల చందు, పార్టీ వార్డు అధ్యక్షులు బాకీ స్వామి,టౌన్ సోషల్ మీడియా అధ్యక్షులు కరీం,పార్టీ సీనియర్ నాయకులు సంగేళ్ల నర్సింపలు, మాదాడి వినయ్ రెడ్డి, గడ్డమీది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గ్రామాధ్యక్షుడిగా రెండ్ల అనిల్ నియామకం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని లక్ష్మీపూర్ బీజేపీ గ్రామాధ్యక్షుడిగా రెండ్ల అనిల్ నియమితులయ్యారు. శనివారం ఎంపీ బండి సంజయ్ నియామకపత్రం అందజేసినట్టు అనిల్ తెలిపారు. గ్రామంలోని బస్టాండ్ ఆవరణం వద్ద ఏర్పాటుచేయనున్న శివాజీ విగ్రహానికి ఎంపీ బండి సంజయ్ రూ.50 వేలు విరాళం అందజేయగా నాయకులు రెండ్ల అనిల్, బీరం మహేందర్ రెడ్డి,పర్శరాములు, మండలోజు రాకేష్ చారీ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-కొండపాక

పదో తరగతి పరీక్షలకు అధికారులు అంతా సిద్ధం చేశారు. పది పరీక్షలు ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానుండడంతో పకడ్బందీగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతిపరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ఫర్నిచర్, ఎలక్ట్రిసిటీ తదితర సౌకర్యాలను కల్పించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఉమ్మడి కొండపాక మండలం ఎంఈఓ పి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి కొండపాక మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని అందులో దుద్దెడ ఉన్నత పాఠశాలలో 200 మంది, కొండపాక బాలుర పాఠశాలలో147 మంది, కొండపాక మోడల్ స్కూల్ లో 240 మంది,కుకునూర్ పల్లి ఉన్నత పాఠశాల కేంద్రంలో168 మంది మొత్తం 755 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష సమయానికి విద్యార్థులు లోపలికి వెళ్లేందుకు ప్రభుత్వం ఐదు నిమిషాల సడలింపు ఇచ్చిందని ఎంఈఓ తెలిపారు.. అయినప్పటికీ విద్యార్థులు సమయము కంటే అరగంట ముందే పరీక్ష కేంద్రంకు చేరుకోని ప్రశాంతంగా ఉండాలని,తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు అందుబాటులో ఉండి జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. శాఖ పరంగా ప్రతి పాఠశాల నుండి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఒక నోడల్ టీచర్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఎలాంటి ఇబ్బంది ఉన్న తన దృష్టికి తేవాలని,పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. శనివారం కొండపాక మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని ఎంఈఓ సందర్శించాడు. అలాగే పరీక్షలు విజయవంతంగా నిర్వహించడం కోసం చీఫ్‌సూపర్‌డెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, ఇన్విజిలేటర్‌లకు సూచనలను ఇచ్చారు.

యోగ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చేర్యాల

వ్యాస మహర్షి యోగా సొసైటీ సిద్దిపేట సహకారంతో సేవా భారతి చేర్యాల ఆధ్వర్యంలో ప్రముఖ యోగా గురువు జాతీయ అవార్డు గ్రహీత తెలంగాణా యోగా సన స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు తోట సతీష్ చే చేర్యాల పట్టణ కేంద్రంలోని వికాస్ గ్రామర్ స్కూల్ ఆవరణలో సోమవారం నుండి వారం రోజుల పాటు ఉచిత ఆనంద యోగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంతపురి చంద్రమౌళి, బూనాద్రి కిషన్ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత వాసులు ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9866503841, 8985442890 నంబర్లలో సంప్రదించాలని కోరారు.



రూ.1.14 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని అయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుమారు రూ.1.14 కోట్ల ప్రత్యేక అభివద్ధి నిధులు కేటాయించారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ శనివారం తెలిపారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి కేటాయించిన నిధులతో మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని దామోదర్ తెలిపారు.



వడ్డీలేని రుణాల అందజేతపై హర్షం

నవతెలంగాణ-బెజ్జంకి

మహిళలకు ఆర్థిక చేయూతనందించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డీలేని రుణాలు అందించడంపై మండలంలోని అయా గ్రామాల మహిళ సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.భరతమాత మహిళ సమైక్య సంఘాలకు రూ.50,28,748 వడ్డీలేని రుణాలందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతగా శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి భరత మాత మహిళ సమైక్య అధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఏపీఎం నర్సయ్య, సీసీలు తిరుపతి, పద్మ, వీఓఏలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన గోల్కొండ లతారెడ్డి

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

నారాయణరావుపేట మండలం బిజెపి మండల మహిళ మోర్చా అధ్యక్షులు గోల్కొండ లతారెడ్డి శనివారం కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద పాండు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బర్మా రామచంద్రం, రాష్ట్ర ఫిషర్మన్ కాంగ్రెస్ కార్యదర్శి గౌటి బాబేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాగన్న కరుణాకర్, అంజిరెడ్డి, గోల్కొండ భవిష్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

సిద్దిపేట క్యాంప్‌కు మంచి పేరు తేవాలి

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపు కు అందరూ సమయపాలన పాటించి మంచి పేరు తీసుకురావాలని డిఐఈఓ సూర్య ప్రకాష్ కోరారు. శనివారం ఐపిఈ మార్చి 2024 ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్ క్యాంపు ఫస్ట్ స్పెల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్ , చీఫ్ ఎగ్జామినర్స్ , ఎగ్జామినర్స్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సి సి ఓ శ్రీనివాస్, ఏసిఓ జనరల్1 సత్యనారాయణ రెడ్డి, జనరల్ 2 అమరేందర్ రెడ్డి, వివిధ సబ్జెక్టుల ఏ సి ఓ లు, పాల్గొన్నారు.





పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-దుబ్బాక

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు జీ.శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులు భయాందోళనలు వీడి చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. శనివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ సిద్ధిపేట రీజినల్ చైర్ పర్సన్ వినోద్ మోదాని,పాఠశాల జూనియర్ అసిస్టెంట్ చీకోటి చంద్రశేఖర్ సహకారంతో పదో తరగతి చదువుతున్న 37 మంది విద్యార్థినులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఉపాధ్యాయ బృందం ఎండీ.సాదత్ అలీ,పీ.శ్రీనివాస్ గౌడ్,కే.వెంకట కీష్ణమాచారి, కే.శ్రీదేవి, డీ కృష్ణమూర్తి, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, కే.శ్రీకాంత్, బీ.నరేష్, పీ.బాలకృష్ణ, ఆర్.పద్మావతి, బీ.నరేష్, సీహెచ్.చంద్రశేఖర్, బీ.రాజేందర్, సీ.ఇందిరా, ఏ.రేణుక, సీఆర్ పీ టీ.నవీన్ పలువురున్నారు.



ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు..

నవతెలంగాణ-బెజ్జంకి

విద్యార్థులు ఇష్టపడి చదివితే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని హైకోర్ట్ న్యాయవాది కవ్వంపల్లి బాబాయిమాత సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కేజీవీబీ విద్యార్థులకు హైకోర్ట్ న్యాయవాద దంపతులు బాబాయిమాత రవీంద్ర ప్రసాద్ పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు. నిష్ణాతులైన బోధన సిబ్బంది సూచనలను విద్యార్థులు పాటించి పది పరీక్షల ఫలితాల్లో ఉత్తమ పలితాలు సాధించాలని రవీంద్ర ప్రసాద్ అన్నారు.కేజీవీబీ బోధన సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.